# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
20-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 33

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## చెవిరెడ్డి ఔట్





### సజ్జల రామకృష్ణారెడ్డి రీఎంట్రీ

**పక్కా ఆధారాలతో భాస్కర్ రెడ్డిని బుక్ చేసిన సజ్జల**

**తాడేపల్లి లో విభేదాలు పతాక స్థాయికి**

తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో విభేదాలు పతాక స్థాయికి చేరినట్లు ప్రచారం నడుస్తోంది. గత కొంతకాలంగా సజ్జల రామకృష్ణారెడ్డి పెద్దగా కనిపించలేదు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నీ తానై కనిపించేవారు. కానీ ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డి మళ్ళీ తెరపైకి వచ్చారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనిపించకుండా మానేశారు. దీంతో ఏదో జరిగిందన్న అనుమానం పెరుగుతోంది. వైసీపీలోనే రకరకాల ప్రచారం నడుస్తోంది.

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

ముఖ్యంగా సజ్జల వర్సెస్ చెవిరెడ్డి అన్నట్టు పరిస్థితి ఉంది. ప్రస్తుతానికి అయితే సజ్జల రామకృష్ణారెడ్డి పై చేయి సాధించినట్లు సమాచారం.

**సజ్జల సైడ్..**

మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడిపోయింది. అయితే అందుకు సజ్జల తీరే కారణమని కొంతమంది సీనియర్లు ఆరోపించారు.

- మిగతా 2వ పేజీలో

## లోక్సభ డిప్యూటీ స్పీకర్‌గా చిన్నమ్మ!



### పురందేశ్వరికి అరుదైన ఛాన్స్

- చంద్రబాబు సైతం సానుకూలం
- త్వరలో నిర్ణయం ప్రకటించే అవకాశం

ఏపీకి మరో జాతీయస్థాయి పదవి రానుందా? లోక్సభ డిప్యూటీ స్పీకర్ పోస్టు ఏపీకి కేటాయించనున్నారా? ఎంపీ పురందేశ్వరికి ఆ పదవి కట్టబెట్టనున్నారా? ఏపీ పొలిటికల్ సర్కిల్స్లో కొత్త చర్చ ప్రారంభం అయింది. కొన్నేళ్లుగా ఖాళీగా ఉన్న లోక్సభ డిప్యూటీ స్పీకర్ పోస్టును ఎట్టకేలకు భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది.

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

ఆ పదవిలో ఏపీకి చెందిన మహిళ నేత దగ్గుబాటి పురందేశ్వరికి కూర్చోబెడతారని ప్రచారం నడుస్తోంది. కేంద్ర మంత్రి పదవి ఆశిస్తున్న పురందేశ్వరి విషయంలో కేంద్ర పెద్దల ఆలోచన మారినట్లు తెలుస్తోంది. అదే జరిగితే ఏపీకి అరుదైన గౌరవం దక్కినట్టే. గత కొన్నేళ్లుగా పదవి ఖాళీ.. ఎన్డీఏ వరుసగా

- మిగతా 2వ పేజీలో

## రేవంత్ హోం శాఖను వదులుకుంటే మేలు!

- రాష్ట్రంలో గాడి తప్పుతున్న శాంతి భద్రతలు
- పోలీస్ శాఖ పనితీరుపై అనేక ప్రశ్నలు
- జాడ లేని ఫ్రెండ్లీ పోలీస్..



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : తెలంగాణకు హోం మంత్రి లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం హోమ్ శాఖ సీఎం రేవంత్ రెడ్డి వద్ద ఉంది. అభివృద్ధితోపాటు సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయని ప్రభుత్వం భావిస్తోంది. కానీ కీలకమైన శాంతిభద్రతల విషయంలో అడుగడుగునా వైఫల్యాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పోలీస్ శాఖలో అవినీతి ఘటనలు వెలుగు చూస్తుండడం ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది.

## పోచారం యూటర్న్!



### కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి

### గులాబీ పార్టీ వైపు తిరిగి చూపు

తెలంగాణలో పెద్దాయన పోచారం శ్రీనివాస్ రెడ్డి మనసు మారుతోందా? అనవసరంగా కాంగ్రెస్ లోకి వచ్చానని బాధపడుతున్నారా? తిరిగి గులాబీ బాస్ పిలిస్తే వెళ్ళిపోవాలని చూస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. అనవసరంగా కాంగ్రెస్ పార్టీలో చేరి తప్పు చేశానని ఆయన అనుచరులు వద్ద బాధపడుతున్నట్లు తెలుస్తోంది. పరిస్థితి విషమిస్తే హస్తం పార్టీకి సైతం గుడ్ బై చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: కాంగ్రెస్ లో దక్కని గౌరవం .. తెలంగాణలోని పోచారం శ్రీనివాస్ రెడ్డి సీనియర్ మోస్ట్ లీడర్. మొన్నటి ఎన్నికల్లో గులాబీ పార్టీ నుంచి బాన్సువాడ నుంచి గెలిచారు. అయితే ఏదేదో ఊహించుకొని అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడిగా

- మిగతా 2వ పేజీలో



## కేటీఆర్ నోట చంద్రబాబు మాట!

మిగతా 2,3లో

- గొప్ప సీఎం అంటూ పొగడ్త
- గతంలో సిబిఎన్ అరెస్టు సమయంలో భిన్న స్వరం
- తెలంగాణలో పరిస్థితులతో యూటర్న్

## స్టాలిన్‌కు అండగా అల్లుడు!



**డీఎంకే వ్యూహకర్తగా శబరీశన్**

**పార్టీలో ట్రబుల్ షూటర్‌గా ..**

**క్రైమ్ మిర్రర్, ఎలక్షన్ డెస్క్:**

ఏ రాజకీయ పార్టీ కైనా ట్రబుల్ షూటర్ అవసరం. రాష్ట్రవ్యాప్తంగా పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో అనేక రకాల ఇబ్బందులు వస్తాయి. నేతల మధ్య విభేదాలు తలెత్తుతాయి. అటువంటి సమయంలోనే ట్రబుల్ షూటర్స్ అక్కరకు వస్తారు. తాజాగా తమిళనాడు

## నేడు మేడిగడ్డకు సీఎం రేవంత్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో

2లో

### హైదరాబాదులో ఈదురుగాలులు

## వడగళ్ల వాన బీభత్సం

- హైదరాబాద్‌లో పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన
- గాలివాన ధాటికి నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- మేడ్చల్, రంగారెడ్డి సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

2లో



## నేడు జగిత్యాలలో గులాబీ గర్జన

- ఏడాది తర్వాత ప్రజా ఆశీర్వాద సభ ద్వారా జనంలోకి కేసీఆర్
- గత ఏడాది వరంగల్‌లో పార్టీ రజతోత్సవ సభకు కేసీఆర్ హాజరు
- 2023 తర్వాత అడపాదడపా బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలు
- జగిత్యాల బహిరంగసభ గేమ్ ఛేంజర్ అంటున్న బీఆర్ఎస్
- జీవన్‌రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో పూర్వ వైభవంపై ఆశలు




# కేటీఆర్ నోట చంద్రబాబు మాట!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో కేటీఆర్ వ్యూహం మార్చారా? కమ్మ సామాజిక వర్గం పై ఫోకస్ పెట్టారా? అందులో భాగంగానే తెలుగుదేశం పార్టీ నాయకత్వంతో దోస్తీకి ప్రయత్నం చేస్తున్నారా? చంద్రబాబును గొప్ప ముఖ్యమంత్రిగా పొగడ్త వెనుక కారణం అదేనా? పొలిటికల్ సర్కిల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. తెలుగుదేశం పార్టీ అంటేనే వ్యతిరేకత కనబరిచే కేటీఆర్ లో ఈ మార్పు వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు అర్థమవుతోంది.

**స్పష్టమైన మార్పు..**

ఇటీవల కేటీఆర్ వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. 2023 ఎన్నికల్లో జరిగిన తప్పిదాలను సరిచేస్తూ.. ముందుకు సాగుతామని ఆయన చెప్పిన తీరు చూస్తుంటే మాత్రం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ప్రధానంగా తెలుగుదేశం పార్టీ విషయంలో గతం మాదిరిగా వ్యవహరిస్తే తెలంగాణలో ఇబ్బందులు తప్పవని కేటీఆర్ గుర్తించినట్లు తెలుస్తోంది. అందుకే టిడిపి విషయంలో గతం గతః అన్నట్టు ముగించాలని భావిస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. తాజాగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై ఆరోపణలు చేసిన క్రమంలో.. గొప్ప ముఖ్యమంత్రులుగా నందమూరి తారక రామారావు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు, కెసిఆర్లను అభివర్ణించారు. తద్వారా చంద్రబాబు విషయంలో కేటీఆర్ బాగా తగ్గినట్లు తెలుస్తోంది.

**ఆ చంద్రబాబు అరెస్టు సమయంలో..**

2023 సెప్టెంబర్ లో అరెస్ట్ అయ్యారు చంద్రబాబు. ఆ సమయంలో తెలంగాణలో కెసిఆర్ పార్టీ అధికారంలో ఉంది. అయితే హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఇంజనీర్లు చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా ఆందోళనలు నిర్వహిస్తామంటే ఇదే కేటీఆర్ కుదరదని తేల్చి చెప్పారు. ఏపీలో అరెస్టులకు తెలంగాణతో సంబంధం ఏంటని అనుచితంగా వ్యాఖ్యానించారు. కెసిఆర్ సైతం చంద్రబాబు విషయంలో చాలా చులకనగా ఉండేవారు. కనీసం ఆ అరెస్టుపై స్పందించిన దాఖలాలు కూడా లేవు. పైగా 2018లో చంద్రబాబు కాంగ్రెస్ పార్టీతో తెలంగాణలో చేతులు కలపడాన్ని జీర్ణించుకోలేకపోయారు కేసీఆర్. అందుకే 2019లో రిటర్న్ గిఫ్ట్ పేరిట జగన్మోహన్ రెడ్డికి చాలా విధాలుగా సాయం చేశారు. తెలంగాణ ఎన్నికల్లో కేసీఆర్ గెలిచి.. ఏపీ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలిచేసరికి చంద్రబాబు విషయంలో గులాబీ దండు పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కానీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వ్యూహాత్మకంగా తెలంగాణలో పోటీ నుంచి తప్పుకున్నారు చంద్రబాబు. అలా టిడిపి క్యాడర్ గులాబీ పార్టీపై ఉన్న కోపంతో కాంగ్రెస్ పార్టీ వైపు నిలిచింది. దాని పర్యవసానాలే 2023 ఎన్నికల్లో గులాబీ పార్టీ ఓటమి. 2024 నాలుగు సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం. అందుకే ఇప్పుడు కేటీఆర్ గుణపాఠాలు నేర్చుకున్నట్టు ఉన్నారు. టిడిపి విషయంలో జరిగిన తప్పిదాన్ని సరి చేసుకునే పనిలో పడ్డారు.

### కవిత తీరుతో..



తెలుగుదేశం పార్టీ విషయంలో కేటీఆర్ వ్యవహార శైలి మారడానికి సోదరి కవిత ఒక కారణం. కవిత కొత్త పార్టీ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నారు. బీసీ నినాదంతో ఆమె తెలుగుదేశం పార్టీ క్యాడర్ పై గురిపెట్టినట్లు కనిపిస్తున్నారు. ఒకవేళ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆమె వైపు మొగ్గుచూపితే మాత్రం భారత రాష్ట్ర సమితి అస్తిత్వానికి ఇబ్బందులు ఎదురవుతాయి. అందుకే కేటీఆర్ వ్యూహం మార్చినట్లు స్పష్టం అవుతోంది తెలుగుదేశం పార్టీ విషయంలో..

# రేవంత్ హోం శాఖను వదులుకుంటే మేలు!

(మొదటి పేజీ తరువాయి)

తక్షణం హోం శాఖను మంత్రికి బదలాయించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకునే పరిస్థితి కనిపిస్తోంది.

**ప్రతికూల పరిస్థితుల్లో..**

ప్రతికూల పరిస్థితుల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ ఇచ్చిన పార్టీగా రెండుసార్లు వెనుకబడిన ఆ పార్టీ.. రేవంత్ రెడ్డి నేతృత్వంలో దూకుడుగా వ్యవహరించడంతో ప్రజలు గుర్తించి అధికారం కట్టబెట్టారు. కానీ కీలకమైన శాంతిభద్రతల పర్యవేక్షణ, లా అండ్ ఆర్డర్ విషయంలో మాత్రం అనుకున్న స్థాయిలో పరిణితి కనబరచడం లేదు. హోం శాఖను రేవంత్ రెడ్డి తన వద్ద పెట్టుకున్నారు. దీంతో పోలీస్ శాఖలో వెలుగు చూస్తున్న వైఫల్యాలు రేవంత్ ఖాతాలో పడుతున్నాయి. ఆయన మేల్కొని హోం శాఖను మంత్రికి బదలాయిస్తే మేలన్న అభిప్రాయం తెలంగాణ సమాజం నుంచి వినిపిస్తోంది.

**జాడ లేని ఫ్రెండ్లీ పోలీస్..**

తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీస్ అనేది లేదని ప్రధాన విమర్శ. ఇటీవల మానవ హక్కుల కమిషన్ కూడా ఈ విషయాన్ని గుర్తు చేసి ఆక్షేపించింది. అయితే తాజాగా ఒక సబ్ ఇన్స్పెక్టర్ ఒక చిన్న కేసులో లిక్కర్ బాటిల్లను లంచంగా కోరడం తీవ్ర చర్చకు దారితీస్తోంది. సహజంగా ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన వారి దగ్గర డబ్బులు తీసుకోవడమే నేరం.. అటువంటిది ఏకంగా లిక్కర్ బాటిల్ లంచంగా కోరారు రంగారెడ్డి జిల్లా మీర్ పేట ఎస్సై నాగభూషణం. ఈ ఘటనతో తెలంగాణ పోలీస్ శాఖ పరువు పోయింది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా అధికారులు ఆ అధికారిపై చర్యలు తీసుకున్నారు. కానీ ఏకంగా సీఎం రేవంత్ వద్ద ఉన్న శాఖలో ఇటువంటి ఘటనలు జరగడం విమర్శలకు తావిస్తోంది. కచ్చితంగా వీటికి రేవంత్ సమాధానం చెప్పాలన్న డిమాండ్ పెరుగుతోంది.

**ధీమా మంచిదే కానీ**

తాము బాగా పాలిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతోందని చెబుతోంది. సంక్షేమ పథకాలతో ప్రజల్లో సంతృప్తి ఉందని కూడా అంచనా వేస్తోంది. సో అంతా ఓకే. కానీ శాంతి భద్రతలను పరిరక్షించే పోలీస్ శాఖలో అవినీతిని ప్రజలు హర్షించరు. ఇటీవల కోర్టులు సైతం పోలీస్ శాఖ పనితీరును ఆక్షేపిస్తున్నాయి. వీటిని ఇలానే ఉపేక్షిస్తే మూల్యం చెల్లించుకునేది కాంగ్రెస్ ప్రభుత్వం. అందుకే రేవంత్ అత్యవసరంగా హోం శాఖకు ప్రత్యేకంగా ఒక మంత్రిని నియమించడం.. లేకుంటే ఇప్పటికే ఉన్న మంత్రుల్లో ఒకరికి హోం శాఖ ఇవ్వడం అనివార్యం. లేకుంటే మాత్రం ఇబ్బందికరమే.

# నేడు మేడిగడ్డకు సీఎం రేవంత్

కలిసి సీఎం మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్లో బయలుదేరి భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం చేరుకుంటారు. ముందుగా శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామి వారిని దర్శించుకున్న అనంతరం కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులుకు భూమిపూజ చేస్తారు. అనంతరం హెలికాప్టుర్ ద్వారా మేడిగడ్డ బరాజ్‌కు చేరుకొని పునరుద్ధురణ పనుల్లో పురోగతిని సమీక్షిస్తారు. అంబట్‌పల్లిలోని అతిథి గృహంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షించిన అనంతరం విలేకరులతో మాట్లాడతారు. అక్కడి నుంచి నేరుగా కాటారం మండలం నస్తుర్‌పల్లికి చేరుకొని అక్కుడ జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. బహిురంగసభ వేదికగా రైతు భరోసా రెండో విడత నిధులను విడుదల చేస్తారు. అనంతరం రాత్రి 7.45 గంటలకు నస్తుర్‌పల్లి నుంచి రోడ్డు మార్గాున హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు. అబద్ధాల పునాదులపైనే రేవంత్ సీఎం అయ్యారు

# నేడు జగిత్యాలలో గులాబీ గర్జన

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా ఆశీర్వాద సభ పేరిట బీఆర్ఎస్ నిర్వహిస్తున్న ఈ సభను పార్టీ శ్రేణులు జగిత్యాల జైత్రయాత్రగా అభివర్ణిస్తున్నాయి. 2023లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ తిరిగి జగిత్యాల సభతో పూర్వ వైభవం సాధిస్తుందనే ధీమా పార్టీ శ్రేణుల్లో కనిపిస్తోంది. బహిరంగసభను విజయవంతం చేసేందుకు పార్టీ నేతలు శ్రమిస్తున్నారు.

**అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత...**

2023 డిసెంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి అనంతరం కేసీఆర్ అడపాదడపా మాత్రమే ప్రజాక్షేత్రంలో కనిపిస్తూ వస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తుంటి ఎముక శస్త్ర చికిత్సతో కొద్దినెలలు ఎర్రవల్లి నివాసానికి పరిమితమయ్యారు. కొద్దిగా కోలుకున్న కేసీఆర్ 2024 ఫిబ్రవరి 13న 'చలో నల్గొండ'పేరిట సభ నిర్వహించారు. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై ఈ సభలో మండిపడ్డారు. 2024 ఏప్రిల్, మేలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు రోడ్‌షోలు, బస్సుయాత్రలో కేసీఆర్ పాల్గొన్నారు.

**గత ఏడాది వరంగల్‌లో 'రజతోత్సవం'**

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గత ఏడాది ఏప్రిల్ 27న వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తి వద్ద 'రజతోత్సవ సభ'నిర్వహించారు. ఆ తర్వాత తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ రాష్ట్ర కార్యవర్గం, పార్లమెంటరీ పార్టీ భేటీలో కేసీఆర్ పాల్గొని దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు కూడా దూరంగా ఉంటున్న కేసీఆర్ ఏడాది తర్వాత జగిత్యాల సభ వేదికగా తిరిగి ప్రజాక్షేత్రంలో అడుగు పెడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం మేడిగడ్డ పర్యటనకు వెళు ుండటంతో జగిత్యాల సభ వేదికగా కేసీఆర్ చేసే ప్రసంగంపై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది. నాలుగు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో అగ్రశ్రేణి నాయకుడిగా పేరొందిన మాజీమంత్రి జీవన్‌రెడ్డి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతుండటంతో పార్టీ యంత్రాంగంలో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. పార్టీ ఆవిర్భావ సమయం నుంచి పార్టీకి గట్టి పట్టున్న ఉత్తర తెలంగాణలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తీవ్రంగా నష్టపోయింది. జీవన్‌రెడ్డి చేరిక ఉత్తర తెలంగాణలో పార్టీకి కొత్త ఊపునిస్తుందని పార్టీ అంచనా వేస్తోంది. జగిత్యాల సభ వేదికగా బీఆర్ఎస్ ప్రస్థానం, పదేళ్ల పాలన, కాంగ్రెస్ పాలనావైఫల్యం వంటి అంశాలపై కేసీఆర్ ప్రసంగించే అవకాశముంది.

# పోచారం యూటర్న్!

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ సర్కార్ నియమించింది. మంత్రిగా, స్పీకర్ గా పనిచేసిన ఆయనకు వ్యవసాయ సలహాదారుడని పదవి కేవలం అలంకారం మాత్రమే. అయితే గులాబీ పార్టీలో ఎంతో గౌరవం పొందిన ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత సాధారణ ఎమ్మెల్యే అయ్యారు. దీంతో తన మాటకు కనీస విలువ లేకపోవడంతో ఆయన తీవ్ర ఆవేదనతో ఉన్నారు. ముఖ్యంగా సిద్ధాపూర్ రిజర్వాయర్ నిధుల విడుదలలో ప్రభుత్వ నిర్లక్ష్యం పోచారం శ్రీనివాస్ రెడ్డికి కోపం తెప్పించిందట. నిధుల కోసం మంత్రుల కాళ్లు మొక్కాలా? అంటూ ఆయన తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. నిధుల కోసం 20 సార్లు మంత్రిని అడిగితే కనీసం స్పందించడం లేదన్నారు. కనీసం ఫోన్ కాల్స్ కూడా మంత్రులు రిసీవ్ చేసుకోకపోవడం పై ఆయన తీవ్ర ఆవేదనతో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే బాహటంగానే కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆయన వ్యాఖ్యానాలు చేస్తున్నారు. ఆయన తీరు చూస్తుంటే తిరిగి గులాబీ పార్టీలో చేరిపోతారా అనే అనుమానాలు కలుగుతున్నాయట.

**27 ఏళ్ల పాటు టిడిపిలో..**

తెలుగుదేశం పార్టీలో ఒక వెలుగు వెలిగారు పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఆ పార్టీ ద్వారానే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. 1984లో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘకాలం పంచాయితీరాజ్, గృహ నిర్మాణం, గనుల శాఖ మంత్రిగా పనిచేశారు. 1994లో బాన్సువాడ నియోజకవర్గం నుంచి గెలిచారు. 1999లో సైతం తన విజయాన్ని కొనసాగించారు. 2004లో మాత్రం ఆయన ఓడిపోయారు. 2009లో తిరిగి గెలిచారు. 27 సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు. 2011లో మాత్రం కెసిఆర్ పిలుపుతో తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరారు. అయితే ఆయన రాజీనామాతో జరిగిన ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచారు. 2014లో అదే టిఆర్ఎస్ అభ్యర్థిగా రెండోసారి పోటీ చేసి విజయం సాధించారు.. కెసిఆర్ మంత్రివర్గంలో స్థానం సంపాదించారు. 2018లో మూడోసారి టిఆర్ఎస్ తరఫున పోటీ చేసి విజయం సాధించిన పోచారం శాసనసభ స్పీకర్ అయ్యారు. 2023లో గులాబీ పార్టీ తరపున బాన్సువాడ నుంచి ఐదోసారి గెలిచి రికార్డు సృష్టించారు. కానీ కొద్ది రోజులకే కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. ఇప్పుడు ఆయన పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. తిరిగి గులాబీ పార్టీలో చేరుతారని ప్రచారం జరుగుతోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# లోక్సభ డిప్యూటీ స్పీకర్‌గా చిన్నమ్మ!



(మొదటి పేజీ తరువాయి)


మూడోసారి అధికారంలోకి వచ్చింది. ప్రధానిగా నరేంద్ర మోడీ మూడోసారి బాధ్యతలు స్వీకరించారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్ పోస్టును భర్తీ చేయలేదు. వాస్తవానికి డిప్యూటీ స్పీకర్ పోస్టును ప్రతిపక్షానికి కేటాయించాలి. ప్రధాన ప్రతిపక్ష పార్టీ నుంచి ఒక నాయకుడిని భర్తీ చేయాలి. కానీ రాజకీయ కారణాల దృష్ట్యా భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీకి ఆ పదవి ఇచ్చేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో గత కొంతకాలంగా ఆ పోస్టు ఖాళీగా ఉంది. లోక్సభ స్పీకర్ లేని సమయంలో ప్యానల్ స్పీకర్ తో నెట్టుకొస్తున్నారు. కానీ ఇప్పుడు మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో బిజెపి ఎంపీ తోనే లోక్సభ డిప్యూటీ స్పీకర్ పోస్టును భర్తీ చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.

**ఆమెకే ఛాన్స్..**

ఏపీ నుంచి మహిళా నేత దగ్గుబాటి పురందేశ్వరికి ఈ చాన్స్ ఇవ్వనున్నట్లు సమాచారం. మొన్నటి ఎన్నికల్లో బిజెపి తరఫున రాజమండ్రి నుంచి ఎంపీగా గెలిచారు పురందేశ్వరి. అంతకుముందు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా వ్యవహరిస్తూ మూడు పార్టీల పొత్తుకు ఆమె కృషి చేశారు. అయితే ఎంపీగా గెలవడంతో రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అయితే కేంద్ర మంత్రి పదవి కోసమే ఆమెతో రాష్ట్ర అధ్యక్ష పదవి రాజీనామా చేయించారన్న ప్రచారం అప్పట్లో జరిగింది. ఇంతలో ఆమె పేరు జాతీయ అధ్యక్ష పదవికి వినిపించింది. కేంద్ర మంత్రి పదవికి వినిపించింది. ఇవేవీ జరగలేదు. అందుకే ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ పోస్ట్ కోసం ఆమె పేరును ప్రతిపాదనలోకి తీసుకున్నట్లు సమాచారం. అదే సమయంలో ఏపీ సీఎం చంద్రబాబు సైతం ఆమె విషయంలో సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. మొత్తానికైతే చిన్నమ్మకు లోక్సభ డిప్యూటీ స్పీకర్ పోస్టు ఖాయమని తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీని విభేదించి భర్తతో పాటు కాంగ్రెస్లో చేరిన ఆమె 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఎంపీగా గెలిచారు. తరువాత కేంద్ర మంత్రి అయ్యారు. రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి బిజెపిలో చేరారు.. బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవికి సుదీర్ఘకాలం పనిచేశారు. మొన్నటి ఎన్నికల్లో రాజమండ్రి ఎంపీగా గెలిచారు. లోక్సభ డిప్యూటీ స్పీకర్ అయితే ఆమెకు అరుదైన గౌరవం దక్కినట్టే.

### హైదరాబాదులో ఈదురుగాలులు

# వడగళ్ల వాన బీభత్సం



హైదరాబాద్ నగరంలో ఆదివారం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి ఎండలు మండిపోగా, మధ్యాహ్నం తర్వాత ఆకస్మికంగా ఆకాశం మేఘావృతమైంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. చాలాచోట్ల వడగళ్లు కూడా పడటంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈదురు గాలుల ధాటికి చింతల్, పద్మనగర్ ప్రాంతాల్లో ఒక భారీ చెట్టు వేర్లతో సహా కూలిపోయింది. దీని ప్రభావంతో రెండు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఈ ఘటనలో పలు ద్విచక్ర వాహనాలు దెబ్బతిన్నాయి. అయితే, ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, సికింద్రాబాద్, జీడిమెట్ల, కొంపల్లి, దుండిగల్, నిజాంపేట, బాలానగర్ సహా నగరంలోని అనేక ప్రాంతాల్లో వడగండ్ల వాన ప్రభావం చూపింది. ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లో రాత్రి 7 గంటల వరకు భారీ వర్షం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, వికారాబాద్ సహా మరికొన్ని జిల్లాలకు యెల్లో అలర్ట్ ప్రకటించింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు.

# చెవిరెడ్డి ఔట్



కానీ జగన్మోహన్ రెడ్డి అందుకు అంగీకరించలేదు. విశ్వసించలేదు కూడా. ప్రాధాన్యత తగ్గినట్టే తగ్గించి సజ్జలకు రాష్ట్ర సమన్వయ బాధ్యతలు కట్టబెట్టారు. తన తరువాత అంతటి పెద్ద పోస్టు ఇచ్చారు. అయితే మొన్న ఆ మధ్య ఏం జరిగిందో తెలియదు కానీ సజ్జల రామకృష్ణారెడ్డి పెద్దగా కనిపించకుండా మానేశారు జగన్ వెంట. అదే సమయంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జగన్ వెంట నిత్యం కనిపించడం ప్రారంభించారు. అయితే సజ్జల రామకృష్ణారెడ్డిని జగన్మోహన్ రెడ్డి పక్కన పెట్టేసారన్న ప్రచారం మొదలైంది. తాడేపల్లి లో ఏ కార్యక్రమం జరిగిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనిపించడం అందరిలోనూ అనుమానాలను పెంచింది. సర్వే సంస్థలతోపాటు వివిధ రూపాల్లో జగన్మోహన్ రెడ్డికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దగ్గరయ్యారట.

**అన్ని ఆధారాలతో..**

అయితే సజ్జల రామకృష్ణారెడ్డి వ్యవహారం తెలియంది కాదు. ఎందుకంటే పార్టీలో నెంబర్ 2 గా ఉన్న విజయసాయి రెడ్డి లాంటి వారినే సైడ్ చేయించిన ఘనత సజ్జల రామకృష్ణారెడ్డి ది. అటువంటిది చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విషయంలో సజ్జల రామకృష్ణారెడ్డి పక్కా ప్లాన్ తో కొన్ని రకాల ఆధారాలు సేకరించారు. ప్రధానంగా మద్యం కుంభకోణం లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 600 కోట్ల రూపాయలు పక్కదారి పట్టించారు అనే ఆధారాలు సజ్జల సేకరించారట. ఆపై వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎగ్ పఫ్ల వివాదం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. అనవసరంగా ఈ వివాదంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు వచ్చింది. దాని వెనుక కూడా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఉన్నారు అని సజ్జల రామకృష్ణారెడ్డి ఆధారాలు సేకరించారట. అప్పట్లో సీఎంవో కు భోజనాల కాంట్రాక్టు చెవిరెడ్డి తీసుకున్నారని.. అప్పటివరకు 300 రూపాయలు ఉన్న భోజనం ఖర్చును వెయ్యి రూపాయలుగా చూపించి ఒక్కో ప్లేటు వద్ద అధికంగా వసూలు చేశారని.. నిధుల సర్దుబాటులో భాగంగానే అప్పట్లో ఎగ్ పఫ్ ఖాతాలు వేయవలసి వచ్చిందని సజ్జల పూర్తిస్థాయి ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. వాటిని జగన్మోహన్ రెడ్డి ముందు పెట్టేసరికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పై జగన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అలా సైడ్ చేసినట్లు పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం అయితే ఉంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# ప్రాణం తీసిన అతివేగం: బెంజ్ కారు ఢీకొని ఒకరి మృతి...

**కేబుల్ బ్రిడ్జిపై తెల్లవారుజామున ఘటన...**

**చికిత్స పొందుతూ వ్యక్తి మృతి.. కారు వదిలి పరారైన డ్రైవర్....**

మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : ?మాదాపూర్ లోని కేబుల్ బ్రిడ్జిపై మితిమీరిన వేగంతో దూసుకొచ్చిన బెంజ్ కారు ఢీకొట్టి ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఘట్కేసర్ పరిధిలో నివాసం ఉండే గోస శ్యామ్ రాజ్ ఆదివారం తెల్లవారుజామున 3:15 కేబుల్ బ్రిడ్జిపై ఆగి ఉండగా, అతి వేగంగా వచ్చిన బెంజ్ కారు అతడిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్యామ్ రాజ్ రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం వెంటనే మెడికవర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సాయంత్రం నాలుగు గంటలకు అతడు మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ బెంజ్ కారును అక్కడే వదిలేసి పారిపోయాడు. కారును ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు, మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ వెల్లడించారు.



# 80 ఏళ్ళూ దోపిడీయేనా?

**23 ఏళ్ళకే బలిదానం..**

**భగత్ సింగ్ పేరు వినగానే మన నరాల్లో రక్తం ఉరకలేస్తుంది. 1931 మార్చి 23, రాత్రి 7:33 గంటలు ఆ సమయం భారత చరిత్రలో ఒక అగ్నిపర్వతం బద్ధలైన క్షణం. లాహోర్ సెంట్రల్ జైలు గోడలు సాక్ష్యంగా నిలవగా, భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ అనే మూడు యువ కిశోరాలు ఉరితాడును ముద్దాడాయి.**

కేవలం 23 ఏళ్ల వయస్సులో మృత్యువును ఆహ్వానించిన ఆ చిరునవ్వు వెనుక ఎంతటి దేశభక్తి ఉందో తలచుకుంటేనే ఒళ్లు గగుర్పొడుస్తుంది. ఆ నవ్వు కేవలం ఒక ధైర్య సాహసం మాత్రమే కాదు, అది రాబోయే తరాలకు ఒక హెచ్చరిక, ఒక పిలుపు. కానీ, నేడు ఆ పిలుపు వినిపించనంతగా మనం మొద్దుబారిపోయామా? అనే ప్రశ్న వేధించక మానదు. భగత్ సింగ్ కేవలం ఒక విప్లవకారుడు మాత్రమే కాదు, ఆయన గొప్ప మేధావి. జైలులో గడిపిన 116 రోజుల నిరాహార దీక్ష సమయంలో కూడా ఆయన చేతిలో పుస్తకం ఉండేది. నేను నా దేశం కోసం పుట్టాను, నా దేశం కోసమే మరణిస్తాను అన్న ఆయన మాటలు నేటికీ అగ్నిజ్వాలల్లా వినిపిస్తాయి. కానీ, నేటి రాజకీయ ముఖచిత్రాన్ని చూస్తే ఆ అగ్నిజ్వాలలు ఆరిపోతున్నాయా? లేక రాజకీయ స్వార్థపు నీటిలో మునిగిపోతున్నాయా? అనిపిస్తుంది. నేడు దేశం కోసం ప్రాణాలిచ్చే వారి కంటే, దేశాన్ని అడ్డం పెట్టుకుని బతికేవారే ఎక్కువయ్యారు. 23 ఏళ్లకే తన జీవితాన్ని త్యాగం చేసిన భగత్ సింగ్ ఎక్కడ? 80 ఏళ్లు వచ్చినా అధికారం కోసం, ఆస్తుల కోసం దేశాన్ని తాకట్టు పెట్టే నేటి నాయకులు ఎక్కడ?ప్రస్తుత రాజకీయాల్లో విలువలు అనేవి వెతకాల్సి వస్తోంది. అవినీతి, కుటుంబ పాలన, కుల మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవడం



ఇవే నేటి రాజకీయం. ప్రతి మంత్రి, ప్రతి ప్రజా ప్రతినిధి తాము ప్రజా సేవకులమని గొప్పగా చెప్పుకుంటారు. కానీ వారి సేవ కేవలం వారి బ్యాంకు ఖాతాలకు, వారి వారసుల భవిష్యత్తుకు మాత్రమే పరిమితం అవుతోంది. భగత్ సింగ్ ఏ ఆశయంతో ఉరికంబం ఎక్కాడో, ఆ ఆశయం ఈ స్వార్థ రాజకీయాల్లో సమాధి అయిపోతోంది. ఒకనాడు జైలు అంటే త్యాగానికి చిహ్నం, కానీ నేడు జైలు అంటే రాజకీయ నాయకులకు రాజభోగాల నిలయంగా మారింది. ఇది ఆ అమరవీరుల త్యాగానికి మనం ఇస్తున్న గౌరవమా?మరోవైపు యువత పరిస్థితి కూడా ఆలోచించదగ్గదిగా ఉంది. 17 ఏళ్ల వయసులో భగత్ సింగ్ దేశం గురించి ఆలోచించాడు. కానీ నేటి యువత సోషల్ మీడియా మాయలో పడి రీల్స్, వ్యూస్ కోసం పాకులాడుతోంది. రాజకీయాలు అంటే మురికి అని, తమకు సంబంధం లేని విషయం అని దూరంగా ఉంటున్నారు. కానీ గుర్తుంచుకోండి, మంచి వారు రాజకీయాలకు దూరంగా ఉన్నంత కాలం చెడ్డవారే మనల్ని పరిపాలిస్తారు. ఈ మురికిని కడగాలంటే యువతలో భగత్ సింగ్ వంటి చైతన్యం రావాలి. దేశం అంటే కేవలం మ్యాప్ కాదు, దేశం అంటే ప్రజలు. ఆ ప్రజల కోసం గొంతు ఎత్తని చదువు, ఆశయం లేని జీవితం వృథా అని మనం గుర్తించాలి.భగత్ సింగ్ తనను తాను నాస్తికుడిగా ప్రకటించుకున్నాడు. కానీ ఆయన నైతిక విలువలు ఏ ఆధ్యాత్మిక గురువుకూ తీసిపోవు. ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలిచ్చాడు తప్ప, ఎక్కడా రాజీ పడలేదు. నేడు మనం కులం పేరుతో, ప్రాంతం పేరుతో విడిపోతున్నాం. మన ఓటును కేవలం కొన్ని వందల రూపాయలకు, మద్యం సీసాలకు అమ్ముకుంటున్నాం. ఒక్కసారి ఆలోచించండి మన ఓటు అనేది భగత్ సింగ్ చిందించిన రక్తపు బొట్టుతో సమానం. దానిని అమ్మే హక్కు మనకు ఎక్కడిది? మన ఓటును అమ్ముకోవడం అంటే దేశ భవిష్యత్తును అమ్ముకోవడమే, ఆ అమరవీరులకు ద్రోహం చేయడమే.ప్రతి ఏటా మార్చి 23న మనం భగత్ సింగ్ ఫోటోలకు పూలమాలలు వేస్తాం, వాట్సాప్ స్టేటస్‌లు పెడతాం. మరుసటి రోజు నుండే మళ్ళీ పాత బతుకు. చట్టాలను ఉల్లంఘించడం, సామాజిక బాధ్యతను విస్మరించడం ఇదేనా మనం ఇచ్చే నివాళి? మన పిల్లలకు మనం ఏం నేర్పిస్తున్నాం? కేవలం లక్షల జీతాలు వచ్చే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల గురించేనా మన తాపత్రయం? మంచి పౌరుడిగా ఎదగాలని, నలుగురికి సాయపడాలని ఏ తల్లిదండ్రులు చెబుతున్నారు? ఒక భగత్ సింగ్‌ను కోరుకునే మనం, మన ఇంట్లో భగత్ సింగ్ పుట్టాలని ఎందుకు కోరుకోలేకపోతున్నాం?రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో భగత్ సింగ్ పేరును వాడుకుంటారు. ఆయన ఫోటో ఉన్న బ్యానర్లు కడతారు. కానీ ఆయన ఆశయాల్లో ఒక్కటి కూడా పాటించరు. భగత్ సింగ్ అవినీతి రహిత సమాజాన్ని కోరుకుంటే, వీరు అవినీతి లేనిదే అడుగు ముందుకు వేయరు. ఆయన ప్రజల మధ్య ఐక్యతను కోరుకుంటే, వీరు మతాల మధ్య విభజన తెచ్చి పాలిస్తారు. ఇంతకంటే విచారకరం ఏముంటుంది? భగత్ సింగ్ మరణించి దశాబ్దాలు గడిచినా, ఆయన ఆశయాలు మాత్రం ఇంకా ఉరికంబం దగ్గరే ఆగిపోయినట్లు అనిపిస్తోంది.భగత్ సింగ్ జీవితం మనకు ఒక దర్పణం లాంటిది. అందులో మన ముఖాన్ని మనం చూసుకోవాలి. మనం చేస్తున్న పనులు దేశానికి మేలు చేస్తున్నాయా లేక కీడు చేస్తున్నాయా అని ప్రశ్నించుకోవాలి. ఈ వ్యాసం చదివిన తర్వాత అయినా మనలో మార్పు రావాలి. చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి, ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలి. ఒక్కో ఓటు వేసే ముందు ఆ 23 ఏళ్ల యువకుడి త్యాగాన్ని గుర్తుకు తెచ్చుకోండి. మన పిల్లలకు పాఠ్యపుస్తకాలతో పాటు దేశభక్తిని, నైతిక విలువలను నేర్పండి. అప్పుడే ఆ అమరవీరుడి ఆత్మకు శాంతి కలుగుతుంది.భగత్ సింగ్ చిరునవ్వు చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. కానీ మన జీవితాల్లో మాత్రం ఇంకా చీకటి రాజ్యమేలుతోంది. ఆ చీకటిని చీల్చుకుంటూ కొత్త వెలుగు రావాలి. అది మన చేతుల్లోనే ఉంది. మనం మారితేనే దేశం మారుతుంది. మనం మేల్కొంటేనే ప్రజాస్వామ్యం బతుకుతుంది. ఇంఖిలాబ్ జిందాబాద్ అన్న నినాదం కేవలం గొంతులో నుండి కాదు, గుండె లోతుల్లో నుండి రావాలి. ఆ అమరవీరుల రక్తంతో తడిసిన ఈ నేల మీద మనం గౌరవంగా బతకాలంటే, వారి ఆశయాలను మన ఊపిరిగా మార్చుకోవాలి. అది మాత్రమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి. భారత్ మాతా కీ జై!



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# కూకట్ పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను దసరా వారిగా పూర్తి చేయిస్తా

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (క్రైమ్ మిర్రర్) :** నియోజకవర్గంలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆదివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మోతి నగర్ పరిధిలోని అవంతి నగర్ తోట లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు బస్తీలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను రమేష్ కి విన్నవించారు. ముఖ్యంగా ఇక్కడ నాలాకు మెష్ లేకపోవడంతో చెత్తను నాలాలో వేస్తున్నారని తద్వారా నాలా పూడిపోయి మురుగునీటి ప్రవాహానికి ఇబ్బంది తలెత్తుతోందన్నారు. నాలా ఇరువైపులా మెష్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతినెల పూడిక తొలగించాలని కోరారు. కాలనీ కి పక్కనున్న రైల్వే ట్రాక్ కు మధ్యలో గతంలో సగం వరకు




మాత్రమే రక్షణగోడ నిర్మించారని దాన్ని కాలనీ అంతమేరా పూర్తిగా నిర్మించాలని కోరారు. ఆయా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని రమేష్ స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోతి నగర్ మాజీ కార్పొరేటర్ సయ్యద్ బాబు, కాలనీ అధ్యక్షులు కే గోపాల్ చౌదరి, జనరల్ సెక్రెటరీ కే కృష్ణ, ట్రెజరర్ ఎం రమేష్, సత్య రెడ్డి, మురళి, సుమంత్, సంతోష్, సుధాకర్, సురేందర్ గౌడ్, ఉమేష్, రియాజ్, శ్రీహరి, మహేష్, కె శశి, అనిల్, ఇతర కాలనీ సభ్యులు అందరు కూడా పాల్గొన్నారు.

# గండిమైసమ్మలో ఘనంగా హిందూ సమ్మేళనం

**ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సభ**

**విశేషంగా ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19 (క్రైమ్ మిర్రర్):** గండిమైసమ్మ: హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ గండిమైసమ్మ హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు ఆమండ్ల మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం గండిమైసమ్మ బస్తీ వేదికగా హిందూ సమ్మేళనం అత్యంత ఉత్సాహంగా జరిగింది.ఈ సభలో శివరుద్ర స్వామీజీ, వీహెచ్‌పీ నేత నరసింహమూర్తి, సేవికా సమితి వక్త రజిత పాల్గొని





ప్రసంగించారు. ఐదు ఉపబస్తీల నుంచి సుమారు 2,600 మందికి పైగా ప్రజలు, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన గోపూజ, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. పారిశుద్ధ్య కార్మికులకు నిర్వాహకులు వాటర్ బాటిళ్లు పంపిణీ చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు.

# స్టాలిన్‌కు అండగా అల్లుడు!

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డిఎంకెకు ఒక ట్రబుల్ షూటర్ ఉన్నారు. అయితే ఇప్పటివరకు తెర వెనుక సేవలు అందించిన ఆ ట్రబుల్ షూటర్ ఇప్పుడు తెరపైకి వస్తున్నారు. ఆయనే శబరీశన్. స్వయానా ముఖ్యమంత్రి స్టాలిన్ అల్లుడు. దశాబ్దాలుగా తెరవెనుక సేవలు అందించిన ఆయన ఇప్పుడు మామ స్టాలిన్ వెంట ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఒక్క ట్రబుల్ షూటర్ మాత్రమే కాదు ఐప్యాక్ టీమ్ కు ఆయన సారథ్యం వహిస్తున్నట్లు తెలుస్తోంది.

**గతసారి ప్రశాంత్ కిషోర్..**

గతసారి అంటే 2021 ఎన్నికల్లో డీఎంకే కోసం వ్యూహకర్తగా పనిచేశారు ప్రశాంత్ కిషోర్. ఆయన టీం నేరుగా రంగంలోకి దిగింది. అప్పట్లో డిఎంకేకు విజయం అందించింది. అటు తరువాత ప్రశాంత్ కిషోర్ డీఎంకేకు దూరం అయ్యారు. అయితే ఇప్పుడు ప్రశాంత్ కిషోర్ ప్లేస్ లోకి శబరీశన్ వచ్చారు. కుమారుడు ఉదయనిది ఉపముఖ్యమంత్రిగా కొనసాగుతుండగా.. ఇప్పటివరకు తెర వెనుక ఉన్న అల్లుడు.. తెర ముందుకు రావడం మాత్రం తమిళనాడు పొలిటికల్ సర్కిల్లో సరికొత్త చర్చ.

**తెర వెనుక సేవలు..**

శబరీశన్ డీఎంకే కు చాలా ఏళ్లుగా సేవలు అందిస్తున్నారు. అయితే ఆయనకు పార్టీలో ఎటువంటి అధికారిక పదవి లేదు. కానీ దశాబ్ద కాలంగా గెలుపు గుర్రాలను సిద్ధం చేయడంలో ఆయనదే కీలక పాత్ర. ప్రచార ఆర్భాటాలకు చాలా దూరంగా ఉంటారు. కేవలం ఎన్నికల డేటా విశ్లేషణ, అభ్యర్థుల ఎంపిక, సోషల్ మీడియా మేనేజ్మెంట్ వంటి వ్యూహాత్మక అంశాలను పర్యవేక్షించేవారు. ఈ ఎన్నికల్లో మాత్రం తెరపైకి వచ్చారు. ప్రచార సభల్లో తన మామ స్టాలిన్ పక్కనే కనిపిస్తున్నారు.

**విభేదాలకు చెక్..**

అన్ని పార్టీలు మాదిరిగా డీఎంకేలో సైతం అంతర్గత విభేదాలు ఉన్నాయి. వీటిని



పరిష్కరించడంలో మాత్రం శబరీశన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. పూర్తిగా ఎన్నికలను సమన్వయం చేసుకుంటున్నారు. అనేక నియోజకవర్గాల్లో సీనియర్ నేతల మధ్య ఉన్న విభేదాలను సర్దుబాటు చేస్తున్నారు. పార్టీ క్యాడర్ను ఎన్నికల దిశగా సమాయత్తం చేస్తున్నారు. సీట్ల పంపకాల విషయంలో మిత్రపక్షాలతో చర్చలు జరపడంలో కూడా ఆయన తనదైన ముద్ర వేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే ముఖ్యమంత్రి స్టాలిన్ కు షాడోలా వ్యవహరిస్తూ పార్టీ అధికార కేంద్రంగా ఆయన ఎదిగారనే ప్రచారం ఉంది.

**ఆధునిక వ్యూహాలతో..**

తమిళనాడులో త్రిముఖ పోరు ఉంది. డీఎంకే వర్సెస్ అన్నాడీఎంకే అన్నట్టు పరిస్థితి మారింది. మధ్యలో టీవీ కే విజయ్ సైతం గట్టి పోటీ ఇస్తున్నారు. కానీ డీఎంకేకు అంత ఈజీగా తమిళనాడు చిక్కే అవకాశం లేదు. గత ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ వ్యూహాలు చక్కగా పనిచేశాయి. ఇప్పుడు ఆయన బదులు స్టాలిన్ అల్లుడు శబరీశన్ అన్ని వ్యూహాలు పన్నుతున్నారు. అయితే సంప్రదాయ రాజకీయాలకు ఆయన చెక్ చెప్పారు. ఆధునిక వ్యూహాలతో ముందుకు వెళుతున్నారు. ఐపాక్ టీం కు సమన్వయం చేసుకుంటున్నారు. సాధారణంగా తమిళనాడు ఎన్నికలు అంటేనే కుటుంబాల రాజకీయం. అటువంటిది శబరీశన్ ఒక సైలెంట్ అస్త్రంగా ముందుకు వస్తున్నారు. డీఎంకేకు సైన్యాధిపతిగా వ్యవహరిస్తున్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు






# తోవ్వే కొద్ది బయటపడుతున్న అమనగల్ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ అక్రమాలు..

## ప్రజలకు అందాల్సిన సిలిండర్లు బ్లాక్‌లో విక్రయం .. హోటళ్లతో కుమ్మక్కు అడ్డుదరుల్లో పైకం సంపాదన. .

**రంగారెడ్డి ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా అమనగల్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ అక్రమాలు రోజురోజుకూ వెలుగులోకి వస్తున్నాయి. ప్రజలకు సరఫరా చేయాల్సిన డొమెస్టిక్ 14 కేజీల గ్యాస్ సిలిండర్లను బ్లాక్‌లో అధిక ధరలకు హోటళ్లకు అమ్ముతున్నట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నియమాల ప్రకారం హోటళ్లలో 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వినియోగించాలి. కానీ డెలివరీ బాయ్‌లతో కలిసి హోటల్ యాజమాన్యాలు కుమ్మక్కై, డొమెస్టిక్ సిలిండర్లను అక్రమంగా వాడుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, ఏజెన్సీ యాజమాన్యం మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. డెలివరీ బాయ్‌ల సహకారంతో ఈ అక్రమాలు కొనసాగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. అమనగల్ లో ఒక హోటల్ వద్ద హెచ్ పీ గ్యాస్ డెలివరీ బాయ్ ప్రైవేట్ లో అమ్ముకుంటున్నా సమయంలో వీడియో చిత్రికరించని సమాచారం గ్యాస్ మేనేజర్ కి తెలవడం తో హెచ్ పీ గ్యాస్ వాట్సాప్ గ్రూప్ లలో మనం చేసింది వాస్తవమే ఏజెన్సీ సీజ్ అయ్యే అవకాశం ఉందని డెలివరీ బాయ్ లకు ముందస్తు అప్రామాత్తం చేయడానికి గ్రామాలలోకి గ్యాస్ సప్లై చేసేటప్పుడు రిసిప్ట్ లో ఉన్నంత డబ్బులు మాత్రమే తీసుకుంటున్నారు అని వీడియో తీసి గ్రూప్ లలో పోస్ట్ చేయండి అని మేనేజర్ పురేందర్ శెట్టి పోస్ట్ చేసిన వీడియో వైరల్ గా మారింది. గత రెండు సంవత్సరాలుగా ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నప్పటికీ, సంబంధిత నిఘా వ్యవస్థ మాత్రం స్పందించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత సివిల్ సప్లై అధికారులు వెంటనే స్పందించి, ఈ గ్యాస్ ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అనిల్ ను ఘనంగా సన్మానించిన కుమ్మరి సంఘం నాయకులు



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం నారాయణపురం ఆధ్వర్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఉద్యోగ ఫలితాలలో ఎక్సైజ్ అండ్ కష్టం డిపార్ట్మెంట్లో ఎగ్జిక్యూటివ్ గా ఉద్యోగం పొందిన చిలువేరు అనిల్ కు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఎంతో పోటితత్వం ఉన్నటువంటి ఉద్యోగం కష్టపడి సాధించిన అనిల్ చాలా సంతోషకరమని ప్రతి ఒక్కరూ అతని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని ఇక ముందు భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అతని ఆదర్శంగా తీసుకొని యువకులందరూ ఉద్యోగ సాధనకు కష్టపడాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు సిలువేరు సైదులు కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు అంజన్న జిల్లా కార్యదర్శి చిలువేరు శంకర్ కుమ్మరి సంఘం నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు నరసింహ మాజీ అధ్యక్షులు చిలువేరు అంజయ్య ప్రధాన కార్యదర్శి చిలువేరు సంజీవ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు తెలంగాణ బిక్షం మాజీ వార్డ్ సభ్యులు చిలివేరి శంకర్ చిలువేరు శ్రావణ్ చిలువేరు మురళి చిలువేరు జంగయ్య చిలువేరు అంజయ్య చిలువేరి యాదయ్య చిలువేరు సత్తయ్య సిల్వర్ కిరణ్ పాల్గొన్నారు.

# తేజస్వీ సూర్య ను పార్లమెంట్ నుండి బహిష్కరించాలి :

### టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్...



శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : తల్లి చంపి బిడ్డను ఇచ్చింద్రు అంటూ గతంలో బీజేపీ అగ్రనేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేయగా వాటికి కొనసాగింపుగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని అవమానిస్తూ భారత పార్లమెంట్ లోక్ సభలో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాష్ట్ర ఆవిర్భావాన్ని మతపరమైన అంశాల ఆధారంగా ఏర్పడిన దాయాది దేశం పాకిస్థాన్ విభజనతో ముడి పెట్టడం బిజెపి పార్టీకి తెలంగాణ పట్ల ఉన్న వ్యతిరేకతను సూచిస్తోందని. దేశంలో మతం, కులం, ప్రాంతం ఆధారితంగా విభజన అరాజకీయం చేస్తున్న బీజేపీ పార్టీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదని టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు రాష్ట్రానికి తీసుకొని రాకుండా , ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడుతుంటే మౌనంగా చూస్తూ ఉండడం బానిసత్వానికి నిదర్శనమన్నారు. పార్లమెంట్ లో తేజస్వి సూర్య వ్యాఖ్యలకు నిరసనగా చందానగర్ లో కాంగ్రెస్ నాయకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతూ వెంటనే బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రజలకు , సమాజాం ముందు ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని, తేజస్వీ సూర్యను పార్లమెంట్ నుండి బహిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ ను బలపర్చారు. క్షమాపణ చెప్పకపోతే ప్రజాస్వామ్యయుతంగా నిరసన కార్యక్రమాలు ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, సమన్వయకర్త రఘునందన్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రఘుపతి రెడ్డి, సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, విద్యార్థి, యువజన, మహిళా, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్గ, సామాజిక జమిలి పోరాటాల బలోపితమే కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కి నివాళి..

## యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎన్. చంద్రశేఖర్..



శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : దేశంలో ఉన్న అసమానతలను తొలగించడానికి వర్గ,సామాజిక జమిలి పోరాటాల బలోపితమే కామ్రేడ్ మహ్మద్ గౌస్ కి నివాళి అర్పించడమే అని యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎన్. చంద్రశేఖర్ అన్నారు. యంసిపిఐ(యు) మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ 5వ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి మండలంలోని మియాపూర్, ముజఫర్ అహ్మద్ నగర్ లోని ఎం సి పి ఐ యు ఆఫీస్ తాండ్ర రామచంద్రయ్య భవన్ లో మహమ్మద్ గౌస్ కి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఎన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... మనదేశంలో తరతరాలుగా దోపిడి వ్యవస్థతో పాటు కుల,మత అణిచివేత అసమానతల వ్యవస్థ ఉందని అన్నారు. దోపిడి,అవినీతి రహిత భారత సమాజం ఉండే విధంగా విప్లవం సాధించాలంటే మనిషి మనిషికి అడ్డుగోడలుగా ఉన్న కుల వ్యవస్థను రూపుమాపాలని అప్పుడే సమానత్వంతో కూడిన వ్యవస్థ సాధ్యమైతుందని కామ్రేడ్ మహమ్మద్ గౌస్ ఆశించారని అన్నారు. అందుకు యంసిపిఐ(యు) కార్యక్రమంలో భాగంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు, సామాజిక శక్తులు ఐక్య కోసం ఆయన నిరంతరం తపించారని గుర్తు చేశారు. అలాగే వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు,అమర జీవులు కామ్రేడ్స్ మద్ది కాయల ఓంకార్,భీమిరెడ్డి నరసింహారెడ్డి (బి ఎన్) ల ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తూనే భారతదేశంలో వర్గ,సామాజిక పోరాటాల బలోపేతానికి తన చివరి వరకు ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మనువాద మతోన్మాద చర్యలకు, రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయాలంటే దేశంలో,రాష్ట్రంలో వర్గ,సామాజిక జమిలి పోరాటాలు బలోపేతం కావాలని అన్నారు. కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కూడా ఇదే ఆశించి చివరి వరకు అలుపెరగకుండా కృషి చేశారని అన్నారు. వర్గ సామాజిక జమిలి పోరాటాల బలోపేతమే కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కి మనం అర్పించే ఘనమైన నివాళి అని ముగించారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కుంభం సుకన్య , వనం సుధాకర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు తుడుం అనిల్ కుమార్, పల్లె మురళి, తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పి.భాగ్యమ్మ,గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు కర్ర దానయ్య, ఇస్లావత్ దశరథ్ నాయక్ యార్లగడ్డ రాంబాబు,పి యాదగిరి,ఎస్ లక్ష్మణ్ శ్యాంసుందర్, పార్టీ సభ్యులు కే రాజు, జి శివాని, అప్సర్ బేగం,వి.రాధ,బి రవి, ఎం రాములు, ఎస్ రాజు, గురువయ్య, కే చొక్కాం, దప్పు రాజు, ఎం నరసింహ, తదితరులు హాజరై మహమ్మద్ గౌస్ కి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఖమ్మం ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన మేయర్ నీరజ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం నగరం పి జి కాలేజీ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన ఖమ్మం ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబీషన్ ను నగర మేయర్ పునుకొల్లు నీరజ కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగందర్ తుంబురు దయాకర్ రెడ్డి ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండు వేసవిలో సాయంత్రం వేళ అటవిడుపుగా అన్ని వయస్సుల వారిని ఈ ఎగ్జిబీషన్ ఆకట్టుకుంటుదని చెప్పారు. ఈ సారి జలపాతం ఎగ్జిబీషన్ ప్రత్యేక ఆకర్షణ గా పురజనుల ఆదరణ చూర గోంటు శీ దన్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. వీటితో పాటు ఎన్నో ప్రత్యేక ఆకరక్షణ లు ఉన్నాయన్నారు అనంతరం నిర్వాహకులు అమర్లపూడి బాల శౌరి తుమ్మా అప్పిరెడ్డి ఉమా మహేశ్వర్ రాజు గడ్డం అచ్చయ్య వాసు మాట్లాడుతూ ఈ ఎగ్జిబీషన్ దాదాపు 60రోజులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ హనుమంత రావు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి కార్పొరేటర్ రావూరి సైదా బాబు తదితరులు పాల్గొన్నారు.





# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని మార్కెట్ యార్డ్ గోదాంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో,మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రైతులకు ప్రభుత్వం క్వింటాలుకు ?2400 గిట్టుబాటు ధరను అందిస్తున్నదని తెలిపారు. పరిగి నియోజకవర్గంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి పరశురాం రెడ్డి,ఆత్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,పరిగి మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్,పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,జిల్లా డీసీఎంఎస్ అధికారి వెంకటరమణారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ అయూబ్, మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎండి.ఎజాజ్,బాదం శ్రీనివాస్, ఎండి హరీష్, అక్బర్, చిన్న నర్సింలు, సర్వర్, గోపాల్,మార్కెట్ డైరెక్టర్లు, ఆత్మ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 20-4-2026


# రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## పరిగి ఎమ్మెల్యే టి రాంమ్మోహన్ రెడ్డి



**క్రైం మిర్రర్ కుల్కచర్ల:** రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పీఏసీఎస్ ద్వారా అగ్రి డ్రోన్‌ను స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు అవలంబించి అగ్రి డ్రోన్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీఏసీఎస్ ద్వారా రైతులకు ఈ సేవలు అందుబాటులోకి రావడం వ్యవసాయానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, రైతుల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రేపు భూపాలపల్లి జిల్లా కాటారంలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో విడత రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు తెలిపారు.ఈ రెండో విడతలో 1 నుంచి 5 ఎకరాల లోపు భూమి ఉన్న 45.11 లక్షల మంది రైతులకు రూ.5,653 కోట్లు జమ అవుతాయని సూచించారు.విడతల వారీగా అర్హులైన ప్రతి రైతుకూ రైతు భరోసా అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ టు అధ్యక్షులు భరత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, పొమ్మండ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ప్రెసిడెంట్ పెంటమీద వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మలి రామచంద్రయ్య, నాగని ఎల్లయ్య, భరత్ కుమార్ రెడ్డి, కుల్కచర్ల మాజీ ఎంపీటీసీ సెల్మికా ఆనందం, బండవెల్లికిచెర్ల గ్రామ సర్పంచ్ సీనయ్య, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్పాయిపల్లి మాజీ సర్పంచ్ బాల్రెడ్డి, విఠల్ నాయక్, మోర వెంకటయ్య, వడ్డే వెంకటయ్య, వెన్నచేటి ఆనంద్, నీల రఘు, ఏం కంటి రాములు, తులసి రామ్ నాయక్, పిఏసిఎస్ సీఈవో బక్కారెడ్డి వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శరవేగంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు

### ప్రారంభించిన సర్పంచ్ రమాదేవి నరసింహా గౌడ్

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు మండల కేంద్రంలోని బట్లకాల్వ 10 వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ వార్డు సభ్యులు నారగోని అనూష జగన్ గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు.గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఉప్పునూతల సుగుణమ్మ,వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## పమ్మి గ్రామంలో మొక్కజొన్న కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

**క్రైమ్ మిర్రర్ పాలేరు :** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పమ్మి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ రైతు నష్టపోవద్దనే ఉద్దేశంతోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుంది.తక్కువ ధరకు అమ్ముకొని దళారి చేతిలో రైతు మోసపోకుండా అండగా ఉండాలనేదే ప్రభుత్వ ఉద్దేశం గతంలో 5 లక్షల మెట్రిక్ టన్నుల గోదాములు ఉంటే ఇప్పుడు వాటిని 10 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాము, ఇంకా మరో 5 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచ బోతున్నాం.ప్రభుత్వ అవసరాలకే కాదు రైతుల అవసరాల కోసం గోదాముల నిర్మాణం చేపట్టడం జరుగుతుం ది.రైతులు కూడా ఆలోచించాలి గతంలో కంటే పంట అధికంగా పండుతుంది.రైతులు ఆందోళన చెందవద్దు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేది రైతుకు మేలు చేయడానికే..ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు,పమ్మి సర్పంచ్ వడ్డె మాధవరావు, పసుపులేటి దేవేందర్,ఉప సర్పంచ్ రాజేష్,మేడేపల్లి సోసైటీ మాజీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు,రాఘవ, రాయభారపు మహేష్, హనుమంతురావు,చిన్నపోంగు శివ పాల్గొన్నారు..



# మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పై బీజేపీ నిరసన

### కాంగ్రెస్ పార్టీని, మిత్రపక్షాలను మహిళలు క్షమించరు

### బీజేపీ మండల అధ్యక్షుడు రమావత్ నరీ నాయక్



**క్రైమ్ మిర్రర్,హుజూర్ నగర్ (పాలకీడు) :** మహిళా రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ బిల్లును విపక్ష ఇండియా కూటమి వ్యతిరేకించడం మహిళా అభివృద్ధిని అడ్డుకోవడమే అని, మహిళల సమస్యలకు వారే స్వయంగా నాయకత్వం వహించాలనే గొప్ప ఆశయంతో ప్రధాని మోదీ ఈ బిల్లును తీసుకువస్తే, రాజకీయ కక్షతో విపక్షాలు దానిని అడ్డుకోవడం మహిళా లోకానికి చేసిన ద్రోహం అని బీజేపీ మండల అధ్యక్షుడు రమావత్ నరీ నాయక్ మండిపడ్డారు. శనివారం మండల నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంటులో మహిళా బిల్లుని వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు , మహిళా బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందకుండా 2/3 వ వంతు మెజారిటీ రాకుండా అడ్డుకోవడంలో కీలకపాత్ర వహించిన కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ చర్య మహిళా లోకం కి చేసిన ద్రోహం అని ఈ ద్రోహానికి నిరసనగా భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో మహిళ లోకం కాంగ్రెస్ పార్టీకి దాని మిత్ర పక్షాలైన ఇండియా కూటమికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సురోజు ఉపేందర్ చారి, మండల సీనియర్ నాయకులు కుందూరు మట్టారెడ్డి, మండల నాయకులు మేకల శ్రీను, మండల ఉపాధ్యక్షులు బెజ్జం సైదులు, దళిత మోర్చా మండల మాజీ అధ్యక్షులు లంజపల్లి నాగరాజు, రాయి గోపాల్,లావుడియా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి లో ఘనంగా బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు 50వ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన కంచి మహేందర్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు 50వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగా, నాయకులు, కార్యకర్తల సమూహంతో ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫతేనగర్ నగర్‌కు చెందిన బీజేపీ కార్యకర్తలు, యువ మోర్చా సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై, వడ్డేపల్లి రాజేశ్వరరావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు అందించడం, శాలువాలతో సత్కరించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రాజేశ్వరరావు పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడుతూ, ఆయన నాయకత్వం కూకట్‌పల్లి ప్రాంతంలో బీజేపీకి మరింత బలాన్ని తీసుకువస్తుందని పేర్కొన్నారు. ఈ వేడుకలు కేవలం జన్మదిన కార్యక్రమంగా కాకుండా, పార్టీ ఐక్యతను, కార్యకర్తల ఉత్సాహాన్ని ప్రతిబింబించేలా విజయవంతంగా నిలిచాయి.

## ఆకాశమే హద్దుగా ఎదగాలి.. మీ కలల బాటను మీరే నిర్మించుకోవాలి! : స్పీకర్ రాము

### సేవా భారతీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు కెరీర్ మార్గదర్శనం



**గండిపేట్.: ( క్రైమ్ మిర్రర్ ):** కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోవడానికి నిరంతరం శ్రమించండి అన్న అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకుంటూ, విద్యార్థినుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే లక్ష్యంతో సేవా భారతీ స్వచ్ఛంద సంస్థ ఒక అద్భుతమైన ముందడుగు వేసింది. సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన'కిశోరి వికాస్ యోజన'లో భాగంగా ఆదివారం పద్మశాలిపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా జరిగిన కెరీర్ మార్గదర్శక సదస్సు విద్యార్థినుల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న రాము విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. పరిస్థితులు ఎలా ఉన్నా, పట్టుదల ఉంటే ప్రపంచాన్ని జయించవచ్చు అని పిలుపునిచ్చారు. కేవలం మార్కుల కోసమే చదవకుండా, మనకున్న ఆసక్తులను గుర్తించి సరైన రంగంలో స్థిరపడాలని ఆయన హితబోధ చేశారు. నేటి ఆధునిక ప్రపంచంలో బాలికలకు ఉన్న అపారమైన అవకాశాలను ఆయన కళ్లకు కట్టినట్లు వివరించారు. అలాగే కోర్సులు, కళాశాలలు మరియు ఉపాధి అవకాశాలపై స్పష్టమైన సమాచారం అందించారు. నిపుణులతో నేరుగా చర్చించే అవకాశం కల్పించడంతో విద్యార్థినుల సందేహాలు నివృత్తి అయ్యాయి. ఈ కార్యక్రమంలో 70కి పైగా విద్యార్థినులు పాల్గొనగా, 15 మంది వాలంటీర్లు సేవలు అందించారు.ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమం విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు.బాలికల సాధికారతతోనే దేశం అభివృద్ధి సాధ్యం అని నిర్వాహకులు పేర్కొన్నారు.



## ఎస్సీ రిజర్వేషన్ వస్తే జిహెచ్ఎంసి ఎన్నికల్లో పోటీకి సిద్ధం : బొల్లు సంజయ్ కుమార్



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్లు అమల్లోకి వస్తే తాను బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నట్లు యువ నాయకుడు బొల్లు సంజయ్ కుమార్ (బంటి) తెలిపారు. విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన, అప్పటి నుంచే ప్రకాశ్ గౌడ్ మార్గదర్శకత్వంలో పనిచేస్తూ సన్నిహిత అనుచరుడిగా కొనసాగుతున్నారు.ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు కుడిభుజంగా నిలుస్తూ, ఆయన సూచించిన కార్యక్రమాలను నిబద్ధతతో అమలు చేస్తూ యువ నాయకుడిగా గుర్తింపు పొందారు. తనపై ఎమ్మెల్యే ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.టిఎన్ఎస్ఎఫ్‌లో టౌన్ అధ్యక్షునిగా నాలుగు సంవత్సరాలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆరు సంవత్సరాలు సేవలందించిన ఆయన, విద్యార్థి విభాగంలో కీలక బాధ్యతలు నిర్వహించారు. అదనంగా యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ జనరల్ సెక్రటరీగా నాలుగు సంవత్సరాలు పనిచేశారు. విద్యార్థులకు ఉచిత సీట్లు కల్పించడం, ఆర్థిక సహాయం అందించడం, పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపు పొందిన ఆయన, దైవ కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# ఎకోరైజ్' ప్రాజెక్టును ప్రారంభించిన శ్రీ చిన జీయర్ స్వామి

## 'శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్' ..అందరికీ అందుబాటులో నాణ్యమైన సదుపాయాలు



**గండిపేట్. : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్‌లో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 'శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్' ప్రతిష్టాత్మక నివాస ప్రాజెక్ట్ 'ఎకోరైజ్'ను ఆదివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. పరమపూజ్యులు శ్రీ త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి దివ్య సమక్షంలో, మంగళాశాసనాలతో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చినజీయర్ స్వామి మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ మంచి ఇల్లు కోరుకుంటారు. కానీ నిజమైన ప్రశాంతత మనస్సులోనుంచే రావాలి. ఆ ప్రశాంతతను కలిగించే వాతావరణం కలిగిన ఇళ్లు నిర్మించడమే ముఖ్యం" అని పేర్కొన్నారు. నేడు పరశురామ జయంతి, రేపు అక్షయ తృతీయ ఇంతటి పుణ్యదినాల్లో ఇలాంటి శుభకార్యాన్ని ప్రారంభించడం శ్రేయస్కరమని ఆశీర్వదించారు. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతి సౌందర్యం, ఆధునిక సౌకర్యాల సమ్మిళితంగా రూపుదిద్దుకుంటున్న ఈ 'ఎకోరైజ్' ప్రాజెక్ట్ ఆకర్షణీయంగా నిలుస్తోంది. సుమారు 5.24 ఎకరాల విస్తీర్ణంలో, కేవలం 516 యూనిట్లతో తక్కువ జనసాంద్రతతో ప్రణాళిక రూపొందించాం . 100 శాతం వాస్తు ప్రమాణాలతో 3, 4 ఫ్లాట్లు 2,250 నుంచి 4,695 చదరపు అడుగుల విస్తీర్ణంలో అందుబాటులో ఉన్నాయి. ప్రాజెక్ట్‌లో పచ్చదనానికి పెద్దపీట వేస్తూ 1.2 ఎకరాల్లో ల్యాండ్‌స్కేపింగ్, 33,000 చదరపు అడుగుల 'స్కై గార్డెన్స్' ఏర్పాటు చేస్తున్నాము.అదనంగా 57,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో +౦7 అంతస్తులతో గ్రాండ్ క్లబ్ హౌస్ నిర్మాణం చేపడుతున్నారు. ఔటర్ రింగ్ రోడ్‌కు సమీపంలో ఉండటంతో గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైటెక్ సిటీ, శంషాబాద్ విమానాశ్రయాలకు సులభంగా చేరుకునే సౌలభ్యం ఉంది. సమీపంలో విద్యాసంస్థలు, ఆధునిక వైద్యశాలలు, జీఎంఆర్ బిజినెస్ పార్క్ ఉండటం ఈ ప్రాజెక్ట్‌కు మరింత బలం చేకూరుస్తోంది. అందరికీ అందుబాటులో ఉండేలా, నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. తక్కువ ఖర్చుతో మెరుగైన సదుపాయాలు కల్పిస్తూ, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరింత విస్తరణకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. దక్షిణ హైదరాబాద్‌లో నివాసాలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, లాంచింగ్ సందర్భంగా పరిమిత కాలం పాటు ప్రత్యేక ధరలను అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. రాజేంద్రనగర్ కారిడార్‌లో ప్రీమియం గృహాలను సొంతం చేసుకోవాలనుకునే వారికి ఇది సువర్ణావకాశమని వారు పేర్కొన్నారు.



# బాలానగర్‌లో హిందువుల ఐక్యత మహాసభ పోస్టర్ ఆవిష్కరణ...ఐక్యతే శక్తి, ఐక్యతే భవిష్యత్తు

### ఏప్రిల్ 27న మెజెస్టిక్ గార్డెన్‌లో హిందువుల ఐక్యతకు పిలుపు

**బాలానగర్, ఏప్రిల్ 19 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ ప్రాంతం మరోసారి హిందూ సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. రాబోయే "హిందువుల ఐక్యత మహాసభ" ఏప్రిల్ 27న, మెజెస్టిక్ గార్డెన్‌లో నిర్వహణకు ముందు భాగంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నా పెద్దా తేడా లేకుండా అన్ని వర్గాల హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతకు తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రముఖులు హిందూ సమాజం అనేక సంప్రదాయాలు, భిన్న ఆచారాలతో కూడుకున్నప్పటికీ వాటన్నింటిని కలిపేది "ఐక్యత" అనే బలమైన బంధమని అన్నారు. "విభిన్నతలో ఏకత్వం" అనే సూత్రం హిందూ సంస్కృతికి మూలస్తంభమని, అదే భావనతో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఐక్యత ఎందుకు అవసరం? సమాజంలో శాంతి, భద్రత, అభివృద్ధి కోసం ఐక్యత అత్యంత కీలకమని వక్తలు పేర్కొన్నారు. విభేదాలు సమాజాన్ని బలహీనపరుస్తాయని, ఐక్యత మాత్రం మనల్ని శక్తివంతులుగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. సవాళ్లను ఎదుర్కొనే శక్తి ఐక్యత ద్వారానే వస్తుందని స్పష్టం చేశారు. యువతే సమాజ భవిష్యత్తు కావడంతో వారు ఐక్యత, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో ముందుండాలని సూచించారు. ఆధునికత, సోషల్ మీడియా ప్రభావం మధ్య కూడా మూల విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుటుంబం నుంచి సమాజం వరకు ఐక్యతను బలపరచడంలో మహిళల పాత్ర కీలకమని వక్తలు అన్నారు. హిందువుల ఐక్యత మహాసభను ఏప్రిల్ 27, సోమవారం సాయంత్రం 5 గంటలకు, బాలానగర్‌లోని మెజెస్టిక్ గార్డెన్‌లో నిర్వహించనున్నారు. ఈ మహాసభ ద్వారా సమాజంలో ఐక్యతను మరింత బలపరచడం, సామాజిక సమగ్రతను పెంపొందించడం లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు."ఐక్యతే శక్తి -- ఐక్యతే భవిష్యత్తు" అనే నినాదంతో భారీ స్థాయిలో మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గోవిందపల్లి చౌరస్తాలో పోలీసుల ఆకస్మిక వల... మందుబాబుల గుండెల్లో రైళ్లు

జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్): ?"చుక్కేస్తే... కటకటాలు లెక్కపెట్టాల్సిందే!" – ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి సీరియస్ వార్నింగ్ అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న ఆ దారి... రాత్రి వేళ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. రోడ్డుపై ఎటు చూసినా ఖాకీల పహారా... చేతుల్లో బ్రీత్ ఎనలైజర్లు... ఎక్కడికక్కడ బారికేడ్లు. తప్పించుకునేందుకు ఏ గల్లీ ఖాళీ లేదు. గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవిందపల్లి చౌరస్తాలో పోలీసులు నిర్వహించిన ఆకస్మిక వాహన తనిఖీలు వాహనదారులకు, ముఖ్యంగా మందుబాబులకు చెమటలు పట్టించాయి.

**పక్కా వ్యూహం... అడ్డంగా బుక్కైన నలుగురు:**

ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎ. రాం నర్సింహారెడ్డి నేతృత్వంలో, గొల్లపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వీ. కృష్ణ సాగర్ రెడ్డి మరియు వారి సిబ్బంది పక్కా ప్రణాళికతో గోవిందపల్లి చౌరస్తాను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. "అంతా సజావుగానే ఉంది కదా" అనుకుంటూ మద్యం మత్తులో తూలుతూ వాహనాలు నడుపుకొచ్చిన మందుబాబులకు పోలీసుల బ్రీత్ ఎనలైజర్లు షాకిచ్చాయి. ఈ ఆకస్మిక దాడిలో నలుగురు వ్యక్తులు పోలీసులకు అడ్డంగా దొరికిపోయారు. వెంటనే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేశారు.



- సీఐ రాం నర్సింహారెడ్డి గర్జన – "నిబంధనలు ఉల్లంఘిస్తే జైలుకే":ఈ సందర్భంగా సీఐ రాం నర్సింహారెడ్డి వాహనదారులకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ... "మద్యం తాగి వాహనం నడిపితే ప్రాణాలతో చెలగాటం ఆడినట్లే. ఎవరైనా సరే డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటాం, జైలు శిక్ష అనుభవించక తప్పదు" అని హెచ్చరించారు.
- కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్ పైనే కాకుండా, రోడ్డు భద్రతపై పోలీసులు కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారు.వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, సరైన పత్రాలు వెంట ఉంచుకోవాలి.ప్రాణరక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.?తల్లిదండ్రులకూ హెచ్చరిక: మైనర్ల చేతికి వాహనాలు ఇస్తే పిల్లలకంటే ముందు తల్లిదండ్రుల మీదే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి స్పష్టం చేశారు.?గొల్లపల్లి పోలీసుల ఈ ఉక్కుపాదం రోడ్డు ప్రమాదాల నివారణకు ఒక స్ట్రాంగ్ మెసేజ్ ఇస్తోంది. పోలీసులు ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రత్యక్షం కావచ్చు... కాబట్టి రూల్స్ బ్రేక్ చేసే ముందు జైలు జీవితం గుర్తుకురావాల్సిందే!

# లక్ష్మిగూడ లో హిందూ మహాసమ్మేళన్‌కు విశేష స్పందన

### సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత : పూజ్యశ్రీ రవికాంత్ శర్మ

### సేవా భారతి విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణ





**గండిపేట్.: ( క్రైమ్ మిర్రర్ ):** మైలార్దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడలో శ్రీ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన హిందూ మహాసమ్మేళన్ కార్యక్రమం భక్తి, ఉత్సాహ వాతావరణంలో ఘనంగా జరిగింది. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్ర మానికి పూజ్యశ్రీ రవికాంత్ శర్మ, భాగ్యనగర్ కుటుంబ ప్రమోదక్ చెవ్వ మహేష్, విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. వారు ఆర్ఎస్ఎస్ సంస్థ శతాబ్ది ప్రస్తావనను ప్రస్తావిస్తూ, హిందూ మహా సభ విశిష్టత, సమాజంలో దాని పాత్రపై విస్తృతంగా వివరించారు. హిందూ సమాజ ఐక్యతను బలోపేతం చేయడం, సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షిం చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక సేవా భారతి విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు, సాంప్రదాయ కళారూపాలు ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థుల ప్రతిభకు హాజరైన అతిథులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో శ్రీ ఆడికే మహేందర్, వాడికే జనార్ధన్, ఎం. విజయ్ కుమార్, డాక్టర్ మల్లికార్జున్, బి. శ్రీనివాస్, నర్సింగ్ రావు, శశైలం, భరత్ కుమార్, పెన్ శ్యామ్ కుమార్, రవీందర్, పృధ్విరాజ్, శివశంకర్, విఘ్నేశ్వరులు .అలాగే లక్ష్మీగూడ, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మల్లికార్జున నగర్, అడ్జికే వన్ టూ బాంబే కాలనీ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్షయ తృతీయ సందర్భంగా వేద పండితులకు సేవా కార్యక్రమం

**గండిపేట్. : ( క్రైమ్ మిర్రర్ ):** అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని మనికొండ అరుణాచల శివసేవ సత్సంగ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శివాలయంలో భక్తి శ్రద్ధలతో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులకు వస్త్రాలు మరియు పూజా సామాగ్రిని దానం చేశారు. ఈ కార్యక్రమంలో మనికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుద్ధోలు శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్, హరి, సంతోష్, రాజు, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



### టీఎఫ్‌డీఏ ఠ మెడికవర్ హాస్పిటల్స్ కలిసి సినీ దర్శకుల కోసం

# ప్రత్యేక ఆరోగ్య పరీక్షల కార్యక్రమం ప్రారంభం




**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** సినీ రంగంలో నివారణాత్మక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ (టీ ఎఫ్ డి ఎ ) మరియు మెడికవర్ హాస్పిటల్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ సంయుక్తంగా సినీ దర్శకుల కోసం ప్రత్యేక హెల్త్ స్క్రీనింగ్ కూపన్ కార్యక్రమాన్ని ఆదివారం హైదరాబాద్‌లోని మెడికవర్ హాస్పిటల్స్‌లో ఘనంగా ప్రారంభించాయి. సినీ దర్శకులు అధిక ఒత్తిడి, నిరంతర పని గంటలు, అసమయ జీవనశైలితో పనిచేస్తున్న నేపథ్యంలో, సమగ్ర ఆరోగ్య పరీక్షల ద్వారా వ్యాధులను ముందస్తుగా గుర్తించి, ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమాన్ని టీ ఎఫ్ డి ఎ ముఖ్య ప్రతినిధులు అధ్యక్షుడు వి.ఎన్. ఆదిత్య, ప్రధాన కార్యదర్శి పి.వి. రామారావు, ఖజాంచి ఎన్. సాయి రాజేష్ సమక్షంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు వి.వి. వినాయక్, ఎన్. శంకర్, జి. రామ్ ప్రసాద్, వి. సముద్ర, సాగర్ కె. చంద్ర పాల్గొని తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా దర్శకుడు వి.వి. వినాయక్ మాట్లాడుతూ,దర్శకులు నిరంతరం పని ఒత్తిడిలో తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని గుర్తు చేసే ఈ కార్యక్రమం సమయోచితంగా ఉంది. ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించిన టి ఎఫ్ డి ఎ మరియు మెడికవర్ హాస్పిటల్స్‌కు అభినందనలు. అన్నారు.దర్శకుడు ఎన్. శంకర్ మాట్లాడుతూ, "సినీ రంగం చాలా కఠినమైనది. మేము తరచుగా ఆరోగ్య పరీక్షలను వాయిదా వేస్తుంటాము. ఇలాంటి కార్యక్రమాలు అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.అని అన్నారు. దర్శకుడు సాగర్ కె. చంద్ర మాట్లాడుతూ, నివారణాత్మక ఆరోగ్య సంరక్షణ ప్రస్తుతం అత్యవసరం. ఈ భాగస్వామ్యం ద్వారా దర్శకులు ఎటువంటి సంకోచం లేకుండా తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవచ్చు.అని తెలిపారు. టీ ఎఫ్ డి ఎ అధ్యక్షుడు వి.ఎన్. ఆదిత్య మాట్లాడుతూ,మా సభ్యులు వినోద రంగానికి తమ జీవితాన్ని అంకితం చేస్తున్నారు. వారు తమ ఆరోగ్యాన్ని కూడా సమానంగా ప్రాధాన్యత ఇవ్వాలని మేము కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమానికి భాగస్వామ్యంగా నిలిచిన మెడికవర్ హాస్పిటల్స్‌కు మా కృతజ్ఞతలు. అని పేర్కొన్నారు.ఈ ఉచిత ఆరోగ్య పరీక్ష ప్యాకేజీలో రక్త పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు, ఇమేజింగ్ సేవలు, నిపుణుల వైద్యుల సంప్రదింపులు వంటి అనేక సేవలు అందుబాటులో ఉన్నాయి. కొంతమంది ఆహ్వానితులు వ్యక్తిగత కారణాల వల్ల కార్యక్రమానికి హాజరుకాలేకపోయినట్లు నిర్వాహకులు తెలిపారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 20-4-2026


# బుల్కాపూర్ నాలా పనుల్లో గందరగోళం





## ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారా?

## టెండర్ ఒకటి... పనులు మరొకటి

## మణికొండ బీఆర్ఎస్ నేతల ఘాటు విమర్శలు

**గండిపేట. : ( క్రైమ్ మిర్రర్ ):** ప్రజల అవసరాల కోసం చేపట్టిన పనులు, చివరికి ప్రజలకే ప్రమాదంగా మారుతున్నాయా? పంచవటి కాలనీ సమీపంలోని బుల్కాపూర్ నాలా / పాందెన్వాగు పనులను పరిశీలించిన మణికొండ బీఆర్ఎస్ నాయకులు ఇదే ప్రశ్నను లేవనెత్తారు. వర్షపు నీరు, మురుగు నీటి పారుదల కోసం భారీ టెండర్లు పిలిచినా, స్థలంలో మాత్రం కేవలం మురుగు నీటి డ్రైనేజీ పనులే సాగుతున్నాయని వారు తీవ్రంగా ఆక్షేపించారు. "బాక్స్ డ్రైన్ చేయాల్సిన చోట ఓపెన్ డ్రైన్ ఎందుకు?" అని ప్రశ్నిస్తూ, ఇది ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు.సమగ్ర మార్కెట్ కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిని కాంట్రాక్టర్ కార్యాలయంగా మార్చడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆర్టీఐకి సమాధానం లేకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోందని పేర్కొ న్నారు.నివాస ప్రాంతం మధ్యలోనే రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు శబ్దం, ధూళి కాలుష్యంతో నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు.

రూ.90 కోట్ల విలువైన ప్రాజెక్టును అనుభవం లేని సంస్థకు అధిక వాటాతో అప్పగించడం వెనుక ఉన్న అసలు కారణాలేమిటని ప్రశ్నించారు. "ప్రజల డబ్బుతో ప్రయోగాలా?" అంటూ అధికారులపై తీవ్ర విమర్శలు గుప్పించారు.పనుల ప్రదేశంలో వివరాల బోర్డులు లేకపోవడం కూడా ప్రజలను మభ్యపెట్టే చర్యగా పేర్కొన్నారు. వరద నీటి నివారణపై స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం భవిష్యత్తులో భారీ ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు."ఇప్పటికైనా అధికారులు మేల్కొనాలి. ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే ఆగ్రహం మరింత పెరుగుతుంది" అని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, భాను చందర్, బొడ్డు శ్రీధర్, సుమనళిని, రాజేంద్ర ప్రసాద్, రమణ మూర్తి, నూకల మంజు, దేవి ప్రియ, యాలల కిరణ్, ఆరిఫ్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు....

# అరుణోదయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో హెచ్ఆర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

## శంకర్ పల్లి ఏఎంసి వైస్ చైర్మన్ అరుణోదయ యూత్ క్లబ్ అధ్యక్షులు కాశెట్టి చంద్రమోహన్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శనివారం శంకర్ పల్లి మున్సిపాలిటీలోని హెచ్ఆర్ బ్యాడ్మింటన్ అకాడమీలో అరుణోదయ యూత్ క్లబ్ శంకర్పల్లి వారి ఆధ్వర్యంలో కీర్తిశేషులు బి లక్ష్మీకాంత్ రెడ్డి మారక బ్యాడ్మింటన్ టోర్నమెంట్ను నిర్వహించడం జరిగింది ఈ టోర్నమెంట్లో 18 జట్లు పాల్గొనగా చివరకు ఫైనల్లో ప్రభాకర్ తిరుపతిరెడ్డిలో విజేతలుగా నిలిచారు. రెండో స్థానంలో హరికృష్ణ అక్షయ్ లు విజేతలుగా నిలిచారు. టోర్నమెంట్లో మొదటి స్థానం పొందిన విజేతలకు 6000 రూపాయలు, రెండవ స్థానం పొందిన జట్టుకు 3000 రూపాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శంకర్పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు శారీరిక మానసిక వికాసానికి వ్యక్తి ఆరోగ్యంగా ఉండడానికి చాలా దోహదపడతాయి, క్రీడల్లో గెలుపోవటములు సహజమే క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆడినందుకు వారందరికీ అభినందనలు రాబోయే కాలంలో మన శంకర్పల్లి నుండి ఇంకా మంచి క్రీడాకారులు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో పాల్గొనాలని అన్నారు.శంకర్పల్లి ఏఎంసి వైస్ చైర్మన్ అరుణోదయ యూత్ క్లబ్ అధ్యక్షులు కాశెట్టి చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రతిరోజు ఏదో ఒక ఆట ఆడడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామని, యువకులంతా చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఏదో ఒక ఆటను ఎంచుకొని ఆడుతూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. విజేతలకు అరుణోదయ యూత్ క్లబ్ నుండి ప్రైజ్ మనీని, ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, పత్తేపురం కౌన్సిలర్ యాదవ రెడ్డి, ఏఎంసి చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ప్రకాష్ గుప్తా, బాలకృష్ణ, అరుణోదయ యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, చిన్న, శ్రీధర్ గౌడ్, హెచ్ఆర్ అకాడమీ నిర్వాహకులు వినయ్, రఘునందన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు రఘునందన్ రెడ్డి,రవీందర్ యాదవ్ బ్లాక్ బెల్ట్ సిక్స్ డాన్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ , ఏసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత, క్రీడాకారులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్‌కు మహిళా బిల్లు ముసుగు

హైదరాబాద్:నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పార్లమెంట్‌లో దక్షిణ భారతదేశ ప్రాధాన్యాన్ని తగ్గిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఇప్పటికే 2023లో ఆమోదించిందని, ఆ బిల్లుకు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియతో ముడిపెట్టాల్సిన అవసరమే లేదని వ్యాఖ్యానించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్, కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# నిరుద్యోగ వంచనపై ఏఐవైఎఫ్ పోరుబాట!

## ఓట్ల కోసం హామీలు.. సీట్ల కోసం మోసాలు!

## ప్రభుత్వాల మెడలు వంచుతాం.. నిరుద్యోగ గర్జన తప్పదు!

## హామీలు నెరవేర్చకుంటే ఉధృత పోరాటం తప్పదు: జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి




**క్రైమ్ మిర్రర్ పాలేరు :** ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఆకాశమే హద్దుగా హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వారిని వంచించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అలవాటుగా మారిందని ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్ కుమార్ మండిపడ్డారు. ఆదివారం ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగుల ఆశలను ఓట్లుగా మార్చుకున్న పార్టీలు, గద్దెనెక్కిన తర్వాత ఆ వాగ్దానాలను తుంగలో తొక్కడం శోచనీయమన్నారు. ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఖాళీలు ఉన్నప్పటికీ, వాటిని భర్తీ చేయడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రకటించిన విధంగా నిరుద్యోగ భృతి ఏమైంది? అని ఆయన ప్రశ్నించారు. యువతకు ఉపాధి కల్పించడంలోనూ, ఆర్థిక భరోసా ఇవ్వడంలోనూ ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కేవలం కాలయాపన చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని విమర్శించారు. హక్కుల సాధన కోసం నిరుద్యోగ యువత అంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా తమ మొండి వైఖరిని వీడి, తక్షణమే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యువతను సంఘటితం చేసి, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమించి ప్రభుత్వాల మెడలు వంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్,ప్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు బాలిన కృష్ణంరాజు తదితరులు పాల్గొని నిరుద్యోగుల పోరాటానికి మద్దతు ప్రకటించారు.



# సొంత నిధులతో రోడ్డుకు మరమ్మత్తులు

## హరీష్ గౌడ్ చొరవతో వాహనదారులకు తప్పిన తిప్పలు

## వర్షాకాలంలోపు సీసీ రోడ్డు వేయాలని అధికారులకు విన్నపం

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** హైదర్షాకోట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలను కలిపే ప్రధాన లింకు రోడ్డు అధ్వాన్నంగా మారడంతో, స్థానిక నాయకులు హరీష్ గౌడ్ తన సొంత నిధులతో తాత్కాలిక పునరుద్ధరణ పనులు చేపట్టారు. డివిజన్-123 పరిధిలోని తిరుమల హిల్స్ కాలనీ, సాయి బాలాజీ నగర్, ఇండస్ వ్యాలీ, ఇందిరా నగర్, యాదయ్య నగర్ మరియు చంద్రయ్య నగర్ కాలనీలను కలిపే ఈ రహదారి గుంతలమయంగా మారి వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానికుల ఇబ్బందులను గమనించిన హరీష్ గౌడ్, తక్షణమే స్పందించి తన సొంత ఖర్చుతో మొరం వేయించి రోడ్డును చదును చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభం కాకముందే ఈ లింకు రోడ్డుకు శాశ్వత సీసీ రోడ్డు నిర్మించాలని రాజేంద్రనగర్, బండ్లగూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మరియు డీఈ యాదయ్య ని ఫోన్లో కోరినట్లు తెలిపారు. తమ సమస్యపై సానుకూలంగా స్పందించిన హరీష్ గౌడ్‌కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో ఏసీఎఫ్ ప్రెసిడెంట్ వినయ్ రెడ్డి మరమ్మత్తు పనులను సందర్శించారు. రోడ్డు పరిస్థితిని సమీక్షించిన ఆయన, కాలనీ వాసుల సౌకర్యార్థం తన వంతు సహకారాన్ని అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సైదులు, రాజు, లక్ష్మీనారాయణ, గోపాల్, ఖాన్ తదితరులు పాల్గొన్నారు....

# పొదుపుతోనే సామాన్యుల ఆర్థిక ప్రగతి: ఘనంగా ప్రశాంత్ కాలనీ పొదుపు సంఘం 17వ మహాసభ



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** పొదుపు అనేది ఆర్థిక ప్రగతికి తొలి మెట్టు అని, క్రమశిక్షణతో కూడిన పొదుపుతోనే సామాన్య కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని శివరాంపల్లి ప్రశాంత్ కాలనీ పొదుపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. కమలేష్ కుమార్, ఎం. శేఖర్ పేర్కొన్నారు. ఆదివారం ప్రశాంత్ కాలనీలో నిర్వహించిన పొదుపు సంఘం 17వ మహాసభ కార్యక్రమం సభ్యుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం 11 గంటలకు "జయ జయహే తెలంగాణ" గీతాలాపనతో సభను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2009లో స్వల్ప సంఖ్యలో సభ్యులతో ప్రారంభమైన ఈ సంఘం, నేడు 186 మంది సభ్యులతో ఒక మహా శక్తిగా ఎదిగిందని హర్షం వ్యక్తం చేశారు. సభ్యులు ప్రతి నెలా పొదుపు చేస్తూ, అత్యవసర సమయాల్లో బయట అప్పుల కోసం తిరగకుండా, సంఘం ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు పొందుతూ ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతున్నారని తెలిపారు. అనంతరం 2025-26 సంవత్సరానికి సంబంధించిన వార్షిక కార్యదర్శి నివేదికను సభ్యులకు చదివి వినిపించారు.

ఈ మహాసభలో మానవీయత చాటుకుంటూ, సంఘంలో 60 ఏళ్లు నిండిన వృద్ధ సభ్యులకు నగదు రూపంలో పింఛన్లను అందజేశారు. వృద్ధాప్యంలో వారికి ఈ చిన్న సాయం ఎంతో కొండంత అండగా నిలుస్తుందని సభ్యులు కొనియాడారు. అనంతరం సభ్యులందరికీ ప్రత్యేక బహుమతులు పంపిణీ చేశారు. సంఘం అభివృద్ధిపై సభ్యులు ఇచ్చిన పలు సూచనలను కార్యవర్గం స్వీకరించింది. సభ ముగిసిన తర్వాత విచ్చేసిన వారందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యవర్గం ప్రతినిధులకు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు కె. గణేష్, సిద్ధం శ్రీనివాస్, కె. రవీందర్ రెడ్డి, ఎన్. నర్సింహా, ఎం. మల్లేష్, పి. వెంకటేష్, డి. ఆంజనేయులు, మల్లిఖార్జున్ గౌడ్, ఎస్. శ్రీకాంత్, కె. శ్రీనివాస్, అమర్ కుమార్, ఎస్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# హిందువులు సంఘటితం చేయడానికే హిందు సమ్మేళనం

- బాబుల్ రెడ్డినగర్ హిందూ సమ్మేళనంలో భాగ్యనగర్ విభాగ్ ఆర్ఎస్ఎస్ సహకార్యవాహ వర్కల క్రిష్ణ .
- భారీ సంఖ్యలో హాజరైన బాబుల్ రెడ్డినగర్, మార్కండేయనగర్, సాయిబాబా నగర్ , రామక్రిష్ణ హిల్స్ హిందువులు.
- ఆకట్టుకున్న శ్రీవిద్యా నికేతన్ విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు.





**గండిపేట్ : ( క్రైమ్ మిరర్ ):** దేశంలోని హిందుత్వాన్ని సంఘటితం చేయడమే రాష్ట్రీయ స్వయం సేవక్ ఏకైక లక్ష్యమని భాగ్యనగర్ విభాగ్ ఆర్ఎస్ఎస్ సహకార్యవాహ వర్కల క్రిష్ణ ఉద్ఘాటించారు. హిందుత్వం ఎవరికి వ్యతిరేకం కాదని, సమాజమే సంఘం. .సంఘమే సమాజం కావాలన్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగత్ ఆకాంక్షతో సనాతన ధర్మం పరిరక్షణకు హిందువులను సంఘటితానికే హిందూ సమ్మేళనాలు దేశా వ్యాప్తంగా పండుగాల కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం బాబుల్ రెడ్డి నగర్ బొడ్డు రాయి కూడలిలో బాబుల్ రెడ్డి నగర్, మార్కండేయనగర్, రామక్రిష్ణ హిల్స్, సాయిబాబా నగర్ హిందు బంధువల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ధర్మాచార్య పీఠం భాగ్యనగర్ కు చెందిన శ్రీ కమలేష్ దాస్ జీ మహారాజ్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న వర్కల క్రిష్ణ ఈసందర్భంగా మాట్లడుతూ హిందూ సమ్మేళనం సభకు పెద్ద సంఖ్యలో మాతృమూర్తులకు, సోదర ,సోదరీమణులకు, యువతీ, యువకులు హాజరకావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమ్మేళనం ఏ ఒక్కరికో వ్యతిరేకం కాదని, హిందువు తాను హిందువుగా తెలుసుకోవడంతో పాటు సంస్కృతిని గౌరవించుకోకునే ఆత్మీయ కలయిక అన్నారు. సనాతన ధర్మం మనకు నేర్పిన వసుధైక కుటుంబం మనది, ప్రపంచమంతా ఒకే కుటుంబం అనే స్ఫూర్తితోనే ముందుకు సాగాలన్నారు. వేల సంవత్సరాల నుండి ఈ నేల మీద ధర్మం, సత్యం, అహింస, కరుణ అనే విలువలు ఇంకా బతికే ఉన్నాయని, మనలో మనకు పడక మహ్మదీయులు, ఆంగ్లేయుల చేతుల్లో దేశం నలిగిన చరిత్రను గుర్తు చేశారు. తల్లిదండ్రులను దైవంగా చూడమని చెప్పిన సంస్కృతిని ఒంటబట్టించుకున్న వారు దేశాన్ని పరిరక్షించగలుగుతారనే సత్యాన్ని గ్రహించాలన్నారు. ప్రపంచలో ఎక్కడా లేని విధంగా ప్రకృతిని ఆరాధించడం హిందు సంస్కృతి యొక్క గొప్పతనమని తెలిపారు. ఈ కోవలో చెట్టుని, పుట్టని, నదిని, గోవుని దైవంగా భావించేది హిందువులు మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. అలాగే అతిథి దేవో భవ అని చెప్పి, ఇంటికి వచ్చిన వారిని ఆదరించమని నేర్పిన సంప్రదాయం కలిగిన భారయులుగా ప్రస్తుత యుద్ధం జరుగుతున్న దేశాలకు నేనున్నానని భారత దేశం ప్రపంచానికి చాటుతున్న వైనం మనం ఎవ్వరికి వ్యతిరేకం కాదని చెప్పకనే చెబుతుందని వెల్లడించారు. అదే భారతీయ హిందువుల సర్వే జనాః సుఖినో భవంతుగా నిత్యం ప్రార్థించే గొప్పతనమన్నారు. సామాజిక ఐక్యతోనే హిందుత్వం బలీయమైన శక్తగా ఎదుగుతుందని చెప్పారు. హిందూ ధర్మం ఎప్పుడూ "కలిసి బతుకు, కలిసి వృద్ధి చెందు" చాటుతుందని, ఇతరులకు కీడు చేయాలనే ఆలోచన చేయదని స్పష్టం చేశారు. చరిత్రలో గ్రామంలో గుడి కట్టాలన్నా, బడి కట్టాలన్నా, చెరువు తవ్వాలన్నా అందరం కలిసే చేశారని, కులం, వర్గం, ప్రాంతం అనే తేడాలు లేకుండా పండుగ వచ్చిందంటే కలిసి జరుపుకునే త త్వమే ఐక్యత అని సూచించారు. సమాజంలో ఎవరికి కష్టం వచ్చినా "మన వాడు" అని ఆదుకోవడం మన ధర్మమని, ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడడం, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడమే నిజమైన హిందుత్వం పేర్కొన్నారు. నేటి యువత చేతిలోనే భవిష్యత్తు ఉందని, వారు చదువులో ముందుండాలని, టెక్నాలజీలో దూసుకుపోవాలి ఆకాంక్షించారు వర్కల క్రిష్ణ. ఈ సందర్భంగా స్థానిక శ్రీవిధ్యానికేతన్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు రామ్ డ్యాన్స్ అకాడమీ సౌజన్యంతో ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు సమ్మేళనానికి హాజరైన ప్రతి ఒక్కరి మనస్సు దోచాయి. చిన్నారుల్లోని దేశ భక్తిని, భారత దేశ ఔనత్యాన్ని చాటిన మహానీయుల చరిత్రను కళ్లకు కట్టిందని చెప్పవచ్చు. హిందూ సమ్మేళనం నిర్వాహక కమిటీ అధ్యక్షుడు వలకొండ విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ ప్రధాన కార్యదర్శి సిద్దిరాల సంతోష్, కోశాధికారి చెన్న శ్రీమ్, మల్లేష్ కురుమ , స్థానిక నాయకులు చేడం వెంకటరమణ గుప్త, సోమ శ్రీనివాస్ గుప్త, ఎస్. వెంకటేష్ కురుమ, సంతోష్ గౌడ్, రమేష్ రెడ్డి, శంకర్, శివకుమార్, నరేష్, శివరాజ్, రాజ్ కుమార్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# గడ్డం వెంకటస్వామి కళావతి దంపతుల జ్ఞాపకార్థం పెరుగన్నం మజ్జిగ పంపిణీ

### కాంగ్రెస్ నాయకులు బండి సదానందం

**మందమర్రి టౌన్ క్రైఏప్రిల్ 19 క్రైమ్ మిర్రర్ :** మందమర్రి పాత బస్టాండ్ లో గడ్డం వెంకటస్వామి (కాకా) కళావతి గార్ల జ్ఞాపకార్థంగా పెరుగు అన్నం,మజ్జిగ అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానంద్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథులుగా ఎస్సై నరేష్ ,మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూప్రతి ఆదివారం పెరుగన్నం, బుధవారం మాజిక జూన్ చివరి వారం వరకు పంపిణీ చేస్తామన్నారు. అలాగే ప్రతిరోజు చల్లటి మంచినీరు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాకర్ అసోసియేషన్ సభ్యులు,ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో బగారా బువ్వ - కోడి కూర హోటల్ ను ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంఎల్ఏ కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, భీమ్ భరత్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి బిడిఎల్ క్రాస్ రోడ్డులో ఆదివారం బగారా బువ్వ – కోడి కూర హోటల్ ను శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ భీమ్ భరత్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాటిలైట్ టౌన్ లకు మౌలిక సదుపాయాల కల్పనతో శంకర్‌పల్లి లాంటి పట్టణాలు నగరాలతో పోటీ పడుతున్నాయి. హోటల్ కు వచ్చే కస్టమర్లకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. హోటల్ యజమానులు వంశీనాథ్ రెడ్డి, ముఖేశ్వర్ రెడ్డి, వినీత్ రెడ్డి, కార్తీక్ రెడ్డి లను వారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. హోటల్ యాజమాన్యం ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గుడి మల్కాపుర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధర్మన్నగారి వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు,రఘునందన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు,

# ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రిసెప్షన్‌కు సీఎం రేవంత్.. నూతన దంపతులకు ఆశీస్సులు

### ఇటీవల గోవాలో వెంకట్ వివాహం జరిగిన సంగతి తెలిసిందే

### పార్టీ నాయకులు, శ్రేయోభిలాషుల కోసం ఈ విందు ఏర్పాటు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వివాహ రిసెప్షన్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ యువ నేత, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఇటీవలే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న గడ్డం ఇందుజ రెడ్డితో ఆయన వివాహం ఏప్రిల్ 11న గోవాలో జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వివాహ వేడుకను నిరాడంబరంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషుల కోసం తాజాగా వివాహ రిసెప్షన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై, నూతన దంపతులు వెంకట్, ఇందుజలతో కాసేపు ముచ్చటించారు. వారి భవిష్యత్ జీవితం ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందించారు. ఈ విందుకు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రముఖులు కూడా హాజరై వధూవరులను అభినందించారు.

# కాంగ్రెస్‌కు ఉద్యోగుల ఉసురు తప్పదు

### ఉద్యోగుల జీతభత్యాలు సకాలంలో ఇవ్వడం లేదు

### పెన్షనర్లకు సకాలంలో అందని బకాయిలు

### ఐదు డిఎలు పెండింగ్‌లోనే ఉన్నాయి

### ఉద్యోగ సంఘాల జేఏసీ మాజీ నేత జి దేవీ ప్రసాద్

హైదరాబాద్: తెలంగాణలో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులను ఇబ్బందులపాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉసురు తగులుతుందని ఉద్యోగ సంఘాల జేఏసీ మాజీ నేత , జి దేవీ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు,ఉపాధ్యాయుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉద్యోగులకు 5 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని,సీపీఎస్ రద్దుపై ఇప్పటి వరకు కమిటీ వేయలేదని విమర్శించారు.ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులు ఏమయ్యాయని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులు 86 మంది చనిపోయారని,రిటైర్డ్ ఉద్యోగులకు చావు పరిష్కారం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ. 14 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుకు హైకోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చనిపోయిన రిటైర్డ్ ఉద్యోగులకు కోటి 20 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల్లో ఆంధ్రా పెత్తనం నడుస్తోందని, ఎక్సైజ్ శాఖలో కమిషనర్ వేధింపులు తట్టుకోలేక తెలంగాణ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం చేశారని వెల్లడించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య సోదర బంధం ఉందని, బీజేపీ రాజకీయంతోనే మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లు ఆగిపోయింది డీలిమిటేషన్, మహిళా బిల్లును లింక్ చేశారని ఆరోపించారు. టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ మాట్లాడుతూ 30 ఏళ్లుగా మహిళా బిల్లును కాంగ్రెస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల అమలు కావడం బీజేపీకి ఇష్టం లేదని అన్నారు. ఉపాధ్యాయ సంఘం మాజీ నాయకులు భుజంగ రావు సమావేశంలో పాల్గొన్నారు.

# రేవంత్ దేశ ప్రజలను ఏకం చేశారు

### జీర్ణించుకోలేక పోతున్న హరీష్ రావు

### తేజస్వీ వ్యాఖ్యపై నిరసన తెలిపింది మేమే

### హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ ఎంపి చామల

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి దక్షిణ భారతదేశ ప్రజలను ఏకం చేయడాన్ని హరీశ్ రావు జీర్ణించుకోలేకపోతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి విమర్శించారు. 'మీ నాయకుడు ఫామ్ హౌస్‌లో ఉన్నారు. మీకు లోక్‌సభలో ఒక్క ఎంపీ లేరని అంటూ మాజీ మంత్రి హరీశ్ రావుకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హరీశ్ రావు రోజు ఏదో ఒకటి మాట్లాడి కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లును పెట్టి మహిళా బిల్లుగా బీజేపీ ప్రొజెక్ట్ చేసుకుంటోందని అన్నారు. బిల్లును అడ్డుకోవడంలో ప్రతిపక్షాలు ఏకతాటిపైకి వచ్చాయన్నారు. బీజేపీ కుట్రలను ఎండగట్టామని తెలిపారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌కు పిలిస్తే సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. దాన్ని హరీశ్ రావు తప్పుపడుతున్నారు. అక్కడ బయ్యారంలో గ్రీన్ స్టీల్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయాలని ఇద్దరు కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ వినతిపత్రం ఇచ్చారు. ఎప్పటికీ మేమే అధికారంలో ఉంటామని కళలు కన్నారు. మా మామ తర్వాత నేను సీఎం అవుతా లేకపోతే మా కుటుంబ సభ్యులు అవుతారని హరీశ్ రావు భావించారు' అంటూ వ్యాఖ్యలు చేశారు. గతంలో హరీశ్ రావు వేరే పార్టీల నాయకుల ఇళ్లకు వెళ్లలేదా అని ఎంపీ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్ విధానం క్రాస్ బీడ్ అంటున్న హరీశ్ రావు... అసలు బీఆర్ఎస్ విధానం క్రాస్ బీడ్ అంటూ వ్యాఖ్యానించారు. క్రాస్ ఓటింగ్ చేసి తెలంగాణలో 8 మంది బీజేపీ ఎంపీలను బీఆర్ఎస్ గెలిపించిందని విమర్శించారు. కాంగ్రెస్‌ను ఓడించాలని బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని గెలిపించిందని ఆరోపించారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణపై చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మాట్లాడారని ఎంపీ తెలిపారు.







Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.

# హిందూ ధర్మం అతి ప్రాచీనమైనది





**భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలను అందించాలి**

**నేరేడుచర్లలో ఘనంగా హిందూ సమ్మేళన ర్యాలీ**

**పాల్గొన్న నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండల ప్రజలు**

**భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక**

**ధర్మరక్షణ పీఠం జగిత్యాల పీఠాధిపతి డా.లక్ష్మీనారాయణ స్వామీ**



క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ (నేరేడుచర్ల): మానవ మనుగడలో హిందూ ధర్మం అతి ప్రాచీనమైనదని మన సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం మన అందరి బాధ్యత అని జగిత్యాల ధర్మరక్షణ పీఠాధిపతి డాక్టర్ లక్ష్మీనారాయణ స్వామి జి అన్నారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ఆదివారం హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం స్థానిక ఎస్కెఎస్ ఫంక్షన్ హాల్ నందు వైభవంగా ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించబడింది. హిందూ పరిరక్షణ సమితి స్థానిక హిందూ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మేళనం ప్రజల నుంచి విశేష స్పందన పొందింది. నేరేడుచర్ల ,గరిడేపల్లి ,పాలకవీడు మండలాల నుండి వేలాదిగా హిందూ బంధువులు యువత మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉదయం పాత నేరేడుచర్ల అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం శ్రీ రాముడి విగ్రహం ఆంజనేయస్వామి విగ్రహాల తో ఊరేగింపు నిర్వహిస్తూ బైక్ ర్యాలీ తో ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. సభాధ్యక్షులు గా పులిజాల వెంకట వెంకటరమణ రావు ఆధ్వర్యంలో దీప ప్రజ్వలన చేసి సభని ప్రారంభించారు. హిందూ సమ్మేళన ముఖ్య అతిథి డాక్టర్ లక్ష్మీనారాయణ స్వామీజీ మాట్లాడుతూ హిందూ ధర్మం మన జీవన విధానమని నేటి ఆధునిక యుగంలో సైతం కుటుంబానికి తొలి ప్రాధాన్యతనిస్తూ కుటుంబ విలువలు సాంప్రదాయాలు కాపాడుకుంటూ దేశం కోసం ధర్మం కోసం పని చేయాలన్నారు. ముఖ్య వక్త ఆలే శ్యాం కుమార్ జి మాట్లాడుతూ నేటి ప్రపంచంలో అనేక సంఘటనలు జరుగుతున్నాయని భారతదేశం సురక్షితమని భారతదేశంలో జన్మించడం మనందరి పుణ్యమని శక్తివంతమైన యువత దేశానికి రక్షణగా అవసరమని నేటి ప్రపంచంలో అనేక సంఘటన జరుగుతున్నాయని దేశ రక్షణలో యువత ప్రధాన భూమిక పోషించాలని యువతకు పిలుపునిచ్చారు. కేశవ్ మెమోరియల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ కళ్లెం స్వప్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలపై అవగాహన కలిగి ఉండాలని గాలి భూమి నీరు నేడు కలుషితం అవుతున్నాయని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా వాటిని రక్షించుకోవాలని భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాటిని అందించాలని మన దేశంలో ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశం మానవ విలువలతో కూడుకున్నదని కుటుంబ వ్యవస్థ బలంగా ఉండటానికి మన సంస్కృతి సాంప్రదాయాలు నిదర్శనమని అటువంటి కుటుంబ వ్యవస్థను మనం కాపాడుకుంటూ సమాజంతో మమేకమై ఉండాలన్నారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఎండను సైతం లెక్కచేయకుండా వేలాదిగా యువత మహిళలు పాల్గొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పాల్గొన్న మిత్రులందరికీ భోజన వసతిని కల్పించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి, కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి , బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, రాచకొండ రామన్న ,మాశెట్టి మోహన్, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి గెల్లి శ్రీనివాస్ ,చామకూరి వీరయ్య గౌడ్, సపావత్ రాము, వీరవెల్లి కోటేశ్వరరావు ,బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పమ్మి రాంబాబు శేఖర్ చారి కొత్త లక్ష్మణ్ వెంపటి వెంకన్న వీరవిల్లి శ్రీలత కొనతం సీతారాం రెడ్డి ,కొనతం కృష్ణారెడ్డి ,నాగండ్ల శ్రీధర్ కట్టా గణేష్ రెడ్డి రాచకొండ శేఖర్ ,కొనతం నాగిరెడ్డి, తాళ్ల నరేందర్ రెడ్డి ,శంకర్ రెడ్డి, నీలా శ్రీనివాస్ ,నటరాజ్ పుల్లయ్య పివిటి జగిని సురేష్ ,వీరమల్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకుల ధర్నా





**చౌటుప్పల్ లో మట్టితో కూడిన వాల్ ఫ్లైఓవర్ కు వ్యతిరేకంగా ఆందోళనలు..**

**అధికారులు స్పందించకపోతే ప్రజా ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం...**

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

చౌటుప్పల్,ఏప్రిల్ 19, క్రైమ్ మిర్రర్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న అండర్‌పాస్ బ్రిడ్జి పనులను వెంటనే నిలిపివేసి, ప్రజలకు అనుకూలంగా ఉండే ఎలివేటెడ్ కారిడర్ నిర్మించాలని మిత్రపక్షాల ఆధ్వర్యంలో, సిపిఎమ్ నేతృత్వంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదివారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మట్టి ఆధారంగా నిర్మిస్తున్న అండర్‌పాస్ బ్రిడ్జి వల్ల చౌటుప్పల్ పట్టణం రెండు భాగాలుగా విభజించబడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు, రోజువారీగా వేలాది మంది ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు మరింత పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక వ్యాపారాలపై కూడా ఈ నిర్మాణం తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. మట్టి బ్రిడ్జి కారణంగా దుకాణాలకు వచ్చే కస్టమర్ల సంఖ్య తగ్గిపోవడం, సరుకు రవాణా కష్టతరం కావడం వంటి సమస్యలు తలెత్తి, చిన్న వ్యాపారులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని స్పష్టం చేశారు.అదేవిధంగా, వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం, రోడ్డు మునిగిపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముందని హెచ్చరించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, పిల్లర్ ఆధారిత ఎలివేటెడ్ కారిడర్ మాత్రమే శాశ్వత పరిష్కారమని ఆయన పునరుద్ఘాటించారు.స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే స్పందించి, ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఇప్పటికే జాతీయ రహదారి అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపిన ఆయన, అవసరమైతే మళ్లీ ఫీల్డ్ సర్వే నిర్వహించి, స్థానిక పరిస్థితులను వివరంగా చూపిస్తామని అన్నారు. అప్పటివరకు నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరారు. అధికారులు స్పందించకపోతే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి , చౌటుప్పల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడూరి పరమేష్ , కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ గౌడ్ , ఉదరి యాదయ్య గారు, రాజరత్నం , సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సుర్వి మల్లేష్ గౌడ్ , మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి , గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్ , మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ , కయ్యూమ్ పాషా , బండారు నర్సింహ ,జిల్లా నాయకులు ఢిల్లీ మాధవ రెడ్డి, దయాకర్ చారి , దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, అత్తర్ పాషా ,చేవగాని మహేష్ గౌడ్,తూర్పునూరి మల్లేష్ గౌడ్, యువ నాయకులు మున్నా, ముషీర్,స్వామి, మునుకుంట్ల సత్యనారాయణ, ఢిల్లీ శంకర్ రెడ్డి, ఊదరి రాకేష్, యువజన నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు కిరాణం అసోసియేషన్ వ్యాపారస్తులు, క్లాత్ అసోసియేషన్ వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రగతి నగర్‌లో ఘనంగా హిందూ మహా సమ్మేళనం

నిజాంపేట్ ఏప్రిల్ 19 (క్రైమ్ మిర్రర్): ప్రగతి నగర్ వాసవి లేఔట్‌లోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో ఆదివారం సాయంత్రం హిందూ మహా సమ్మేళనం అత్యంత వైభవంగా జరిగింది. కాకతీయ హిందూ మహా సమ్మేళన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది.?ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా మరియు వక్తగా శ్రీ మాడుగుల శశిభూషణ సోమయాజి గురూజీ గారు హాజరై ప్రసంగించగా, మహిళా వక్తగా శ్రీమతి డాక్టర్ భువనేశ్వరి మారేపల్లి గారు పాల్గొని హిందూ ధర్మ విశిష్టతను వివరించారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, సమాజంలో ఐక్యత పెంపొందాలని వారు పిలుపునిచ్చారు. స్థానిక యువత, వివిధ సేవా సంస్థల సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు, వృద్ధులు తరలివచ్చి ఈ ఆధ్యాత్మిక సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.





# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

## రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులు

టెహ్రాన్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. నౌకా దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఇరాన్ మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేసింది. తాజాగా హోర్ముజ్‌లో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై కాల్పులు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులకు పాల్పడినట్టు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. వాటిల్లో భారత జెండా ఉన్న ట్యాంకర్ ఒకటి ఉన్నట్టు సమాచారం. హోర్ముజ్ జలసంధి గుండా వెళ్తున్న రెండు వాణిజ్య నౌకలపై ఐఆర్‌జీసీకి చెందిన ఇరాన్ గన్‌బోట్లు కాల్పులు జరిపాయి. అయితే ఈ దాడిలో ట్యాంకర్లు, వాటిల్లోని సిబ్బంది సురక్షితంగానే ఉన్నారని సమాచారం. ఈ నేపథ్యంలో భారత్‌కు చెందిన మరో రెండు నౌకలను దారి మళ్లించినట్టు 'ట్యాంకర్ ట్రాకర్స్' తెలిపింది. ఇరాక్ నుంచి రెండు మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్‌కు తీసుకొస్తున్న ట్యాంకర్లు హోర్ముజ్ జలసంధి నుంచి వెనక్కి మళ్లినట్టు సమాచారం. కాగా, అమెరికాతో చర్చల సందర్భంగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు శుక్రవారం ఇరాన్ ప్రకటించింది. అయితే ఇరాన్ ఓడ రేవుల చుట్టు అమెరికా దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు. దీంతో ఇరాన్ తిరిగి హోర్ముజ్ జలసంధిని మూసేసింది. హోర్ముజ్ జలసంధిని మూసేసినట్టు ఇరాన్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఈ కాల్పులు జరిగాయి.

# మాదక ద్రవ్య రహిత సమాజం కోసం పోరు

## ఐద్వా రాష్ట్ర కార్యదర్శి పిలుపు

కర్నూలు: గంజాయి మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం కలిసి పోరాడాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి బి సావిత్రి పిలుపునిచ్చారు. శనివారం సుందరయ్య భవన్ లో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు శ్యామల అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సావిత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో యువత డ్రగ్స్ కి మద్యానీ అలవాటయ్యి మహిళల పైన హత్యలు, మానభంగాలు దాడులు చేస్తున్నారని విమర్శించారు. నెల్లూరు, కడప, విశాఖ, మదనపల్లి, కర్నూలు జిల్లాలో, ఇలా చెప్పుకుంటూపోతే రాష్ట్రవ్యాప్తంగా కూడా అనేక హత్యలు మహిళలపైన ఎక్కువ జరుగుతున్నాయి. ఒక్క నెలలో 18 కేసులు అత్యాచారాలకు మర్డర్లకి మహిళలు గురయ్యారు .దీనిని అరికట్టడానికి ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఏ రాజకీయ పార్టీలోఉన్న నాయకులు డ్రగ్స్ మాఫియాకుఅండగా ఉంటారో వారిని ఆ పార్టీ ప్రజా ప్రతినిధులకు గాని పార్టీ సభ్యత్వానీ నుండి తొలగించాలని పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి. వాళ్లపైన పార్టీలు కఠినమైన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేస్తుంది. మద్యాన్ని కంట్రోల్ చేయాల్సిన ప్రభుత్వాలే నాణ్యమైన మద్యాన్ని అందిస్తామని ఎన్నికల ముందు ప్రచారం చేశారు,ఇది సరైనది కాదని తెలియజేశారు. ఏదైనా యువతకు నాణ్యమైన విద్య నాణ్యమైన ఆహారము నాణ్యమైన వైద్యం అందించాలని ఐద్వా డిమాండ్ చేసింది.మహిళలకుఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మద్యం, డ్రగ్స్ , కంట్రోల్ చేసి యువతకు మంచి భవిష్యత్తు అందించాలని మహిళల మానప్రాణాలను కాపాడాలని అన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పరువు హత్యలు ఎక్కువైనాయని చిన్న పిల్లలకి ఎక్కడ రక్షణ లేకుండా పోయిందని ఇవన్నీటికీ పూర్తి బాధ్యత ప్రభుత్వం తీసుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి అగత్యాలకు పాల్పడిన వాళ్ళని కఠినంగా శిక్షించాలని విమర్శించారు. భవిష్యత్తులో ప్రజలందరూ గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాల పైన కలిసి వచ్చే సంఘాలతో కలిసి వచ్చే మేధావులు అందరిని కలుపుకొని ఆందోళనకు సిద్ధమవుతమన్నారు. ప్రజా సంఘాలు మద్యానికి డ్రగ్స్ కి వ్యతిరేకంగా ప్రచారం చేయాలని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత గా స్వీకరించాలని తెలియజేశారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురి అరెస్ట్

**విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం**

**జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వెల్లడి**

కాకినాడ: ఇంటి నేరాలకు పాల్పడుతున్న ఒక దొంగను, అలాగే మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న మరో ఇద్దరు దొంగలను కాకినాడ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.25 లక్షల ముప్పై వేలకు పైగా విలువైన 117 గ్రాముల బంగారం, 629 గ్రాముల వెండి అభరణాలు, 1 లక్ష 95 వేల నగదు ఐదు లక్షలు ఆరు విలువైన ఆరు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు కాకినాడ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జి బిందు మాధవ్ తెలిపారు. అలాగే కాకినాడ జిల్లాలో కాకినాడ వన్ టౌన్, టూ టౌన్, కోరంగి, సామర్లకోట పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో జరిగిన పది కేసులను ఛేదించి ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. శనివారం కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయం లో ఎస్పీ బిందు మాధవ్ విలేకరులతో సమావేశం నిర్వహించి కేసులు వివరాలు వెల్లడించారు. కాకినాడ ఏటిమొగకు చెందిన రేకాడి వెంకటేశ్వర్లు అనే వ్యక్తిపై కాకినాడ పోర్ట్ పోలీసు స్టేషన్లో కేసు ఉన్నదని శనివారం కోరంగి వంతెన వద్ద ఉండగా ఎస్సై పి సత్యనారాయణ అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. అలాగే మోటార్ సైకిల్ దొంగతనాలుకు పాల్పడుతున్న కాకినాడ రామారావు పేటకు చెందిన వనమాడి జానకిరామ్, మాడుగుల మండలం సత్యవరం గ్రామానికి చెందిన రేఖ సతీష్ అనే ముద్దాయిలను సామర్లకోట కాకినాడ రోడ్డులో ఈరోజు ఉదయం సామర్లకోట సీఐ ఎ కృష్ణ భగవాన్ అరెస్టు చేశారని వీరి నుంచి రూ.ఐదు లక్షల విలువైన ఆరు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ ముద్దాయిలు తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి తాళాలు పగలగొట్టి ఇంటిలో ప్రవేశించి దొంగతనాలకు పాల్పడుతుంటారని చెప్పారు.

క్రైమ్ మిర్రర్



# పండగ షాపింగ్‌కు కోత!



రోజురోజుకూ పెరుగుతున్న ధరలు ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. దీంతో జనం ఖర్చులు తగ్గించుకునే ఆలోచనలో ఉన్నారు. తాజాగా జరిగిన ఓ సర్వేలో ఈ విషయమే వెల్లడైంది. భారతదేశంలోని ప్రధాన నగరాల్లో కొద్దిశాతం మంది మాత్రమే ఈ దసరా, దీపావళి సీజన్‌లో గతేడాదితో పోలిస్తే షాపింగ్ బడ్జెట్ పెంచే అవకాశం ఉందని 'యుగవ్ ఇండియా' సర్వే తెలిపింది. సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు 31 శాతం మంది మాత్రమే 2022తో పోలిస్తే ఈ సీజన్‌లో ఎక్కువ మొత్తం ఖర్చు చేయనున్నట్టు చెప్పారు. అయితే, పోయిన సంవత్సరం ఈ సంఖ్య 36 శాతం. ఇక రెండు వంతుల మంది మాత్రం.. గత ఏడాదితో పోలిస్తే తమ ఇంటి ఖర్చులు బాగా పెరిగినట్టు వాపోయారు. కాగా, ఈ సర్వే కోసం ఆన్‌లైన్ ద్వారా 2,000 మంది నుంచి వివరాలను సేకరించారు.



# జై..జపాండి

ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.

# డ్రోన్.. నీళ్ల అడుగున!

పక్షిలా గాలిలో విహరిస్తూ ఫొటోలూ, వీడియోలూ తీసే డ్రోన్‌లనే మనం చూశాం. కానీ నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ ఇప్పుడు వస్తున్నాయి. 'ఓషన్‌ఐ' పేరుతో యు కేన్ రోబోటిక్స్ సంస్థ రూపొందించిన డ్రోన్ అలాంటిదే. మహా సముద్రపు నీటి ఒత్తిడిని సైతం తట్టుకునే దీనికి 4కె రిజల్యూషన్ కెమెరాతో పాటు, హై, లో బీమ్‌ల ఎల్‌యీడీ లైట్లు ఉంటాయి. దీనివల్ల సముద్రపులో లోతుల్లో మసకగా ఉండే చోట్లా వీడియోలు, ఫొటోలు తీయగలదు. 100 మీటర్ల లోతు వరకూ వెళ్లి, డైవర్లు కూడా చేరుకోలేని ప్రాంతాలను చూపించగలదు. 360 డిగ్రీల కోణంలో ఎటు కావాలంటే అటు తిరుగుతుంది. జాయ్ స్టిక్‌లాంటి రిమోట్ సాయంతో నియంత్రించవచ్చు. ఆ దృశ్యాలన్నీ ఫోన్ ద్వారా చూడొచ్చు. ఒకసారి చార్జింగ్ పెడితే అరగంట పాటు పనిచేస్తుంది. ఇందులో 64 జీబీ మెమరీ ఉంటుంది. దీనికి ఉండే చిన్ని చేతుల్లాంటి అమరిక సాయంతో చిన్నా చితకా వస్తువులను, లేదా అక్కడి నీళ్లను పైకి తీసుకురాగలిగే అవకాశం ఉంది. ధర రూ.4.6 లక్షలు. %ఎశీబఝఅతీశీఎశీ-అఎం.ఎశీఎ% ద్వారా ఖరీదు చేయవచ్చు.





# బిర్యానీలో నిమ్మరసం పిండుకుంటున్నారా..


సాధారణంగా నిమ్మకాయలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. ఒంట్లో వేడిని తగ్గించడానికి, డీహైడ్రేషన్‌కు గురైన బాడీని వెంటనే హైడ్రేట్ చేయడానికి నిమ్మరసాన్ని వినియోగిస్తుంటారు. పరగడుపునే నిమ్మరసంతో షర్బత్ చేసుకుని తాగితే కడుపులోని మలినాలు సులువుగా బయటికి పోతాయంటున్నారు. అదేవిధంగా కొన్ని రకాల ఆహార పదార్థాలకు కూడా నిమ్మ పులుపు తోడైతే ఆ ఆహారానికి కమ్మదనం వస్తుంది. కానీ, ఈ నిమ్మరసం కొన్ని రకాల ఆహార పదార్థాలతో కలిస్తే విషపూరితం అయ్యే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణుల చెబుతున్నారు. మరి నిమ్మరసంతో కలపకూడని ఆ పదార్థాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. పాల ఉత్పత్తులతో నిమ్మరసాన్ని కలపగూడదు. ఏ రకమైన పాల ఉత్పత్తులతో కూడా నిమ్మకాయను కలిపి తీసుకోకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందంటున్నారు. పాలు, నిమ్మరసం ఒకేసారి తాగడం ఆరోగ్యానికి హానికరమని, దాంతో గుండెల్లో మంటగా అనిపించడం, వాంతులు అవడం లాంటి సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా మసాలా వంటకాల్లో కూడా నిమ్మరసాన్ని ఉపయోగించడం మానుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. బిర్యానీలు, ఇతర మసాలా ఆహారాల్లో ఘాటును భరించడం కోసం, పుల్లని రుచి కోసం చాలా మంది నిమ్మరసాన్ని పిండుకుంటారు. కానీ దానివల్ల ఎసిడిటీ బారినపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ఎందుకంటే నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉండటమేగాక ఆ నిమ్మకాయ పిండుకోవడంవల్ల మసాలా ఘాటు తగ్గుతుంది. దాంతో అతిగా మసాలాను తీసుకుంటాం. ఇది ఎసిడిటీకి కారణమవుతుంది. రెడ్ వైన్ తీసుకునేటప్పుడు కూడా నిమ్మకాయను ఏ రూపంలోనూ తీసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. నిమ్మ రసం వైన్ రుచిని, వాసనను చెడగొట్టడమేగాక ఆరోగ్యానికి హాని చేస్తుందంటున్నారు. పెరుగు, చల్ల లాంటి పాల ఉత్పత్తులతో కూడా నిమ్మరసం తీసుకోవడం మంచిది కాదంటున్నారు. ఆయుర్వేదం ప్రకారం పాల ఉత్పత్తులతో నిమ్మరసం జోడించడం ఆరోగ్యానికి హానికరమంటున్నారు. శరీరంలో ఎసిడిటీని కలిగిస్తుందని చెబుతున్నారు.



# ఇంట్లోనే పిజ్జా చేసుకునేలా సరికొత్త మేకర్!

ఈ రోజుల్లో ఇంట్లోనే పిజ్జా మేకర్ ఉండాలని కోరుకుంటున్నారు పిజ్జా లవర్స్. ఈ ప్రొఫెషనల్ ఓవెన్ వంటగదిలో ఉంటే.. ఇష్టమైన పిజ్జాలను నచ్చిన విధంగా తయారు చేసుకోవచ్చు. మెషిన్ దిగువన ఉండే డ్యూయల్ హీటింగ్ ఎలిమెంట్స్ పైనున్న సిరామిక్ పిజ్జా ట్రేని వేడి చేస్తాయి. ఈ బేకింగ్ స్టోన్ పిజ్జాని వేగంగా గ్రిల్ చేస్తుంది. లో, హై, మీడియం అనే ఆప్షన్స్‌తో రూపొందిన ఈ మేకర్.. ఉపయోగించడం చాలా సులభం. పై మూడు ఆప్షన్స్‌తో టెంపరేచర్‌ని అడ్జస్ట్ చేసుకోవచ్చు. దీనిలో సుమారుగా 11 అంగుళాల పిజ్జాను తయారు చేసుకోవచ్చు. ఇదే మోడల్‌లో కలర్స్, ఆప్షన్స్ వేరువేరుగా ఉండే డివైస్‌లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.

# దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం!



ఇది మన దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం. జార?ండ్‌లోని రామ్‌గఢ్ గ్రామంలో సోన్ నదీ తీరానికి చేరువలో పొంరా పహాడ్ కొండ మీద కొలువై ఉన్న ఈ దేవాలయం క్రీస్తుశకం 108 సంవత్సరం నాటిది. ఇది శాక్తేయ ఆలయం. ఇందులో కొలువై ఉన్న దుర్గాదేవిని ముండేశ్వరీదేవిగా పిలుస్తారు. అందువల్ల ఈ ఆలయం ముండేశ్వరీ ఆలయంగా ప్రసిద్ధి పొందింది. ఇదే ఆలయంలో శివుడు మండలేశ్వరుడిగా కొలువై పూజలందుకుంటున్నాడు. అసలు ఇక్కడి ముండేశ్వరి మొదటి పేరు మండలేశ్వరి అని, ముండుడు అనే రాక్షసుణ్ణి సంహరించడం వల్ల ముండేశ్వరి అనే పేరువచ్చిందని చెబుతారు. ఈ పురాతన ఆలయాన్ని 1915 సంవత్సరం నుంచి భారత పురాతత్త్వ శాఖ పరిరక్షిస్తూ వస్తోంది. ఈ ఆలయంలో ఏటా మహాశివరాత్రి, వసంత నవరాత్రులు, శరన్నవరాత్రులు జరుగుతాయి.